ఫలితాన్ని ఆశిస్తూ పరిగెత్తవద్దు..
పని చేస్తూ పోతే.!!
ఫలితం అదే పరిగెత్తుకుని వస్తుంది.

Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 326 | ఆదివారం 14 జూన్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


2

## సరిహద్దు జిల్లాలపై అధ్యయనం చేపట్టండి

- జనాభా మార్పుపై ఉన్నత స్థాయి కమిటీకి అమిత్ షా ఆదేశాలు

## ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు విదేశీ పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోడీ


2

## గడువుకుముందే పంజాబ్ ఎన్నికలు

- పార్టీ కార్యకర్తలు ప్రచారంలోకి దిగండి
- నవంబర్‌లోనే ఎన్నికలు జరిగే ఛాన్స్
- ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సంకేతాలు


2


3

## నీట్ పేపర్ లీక్, నిరుద్యోగంపై కాంగ్రెస్ దేశవ్యాప్తం ప్రచారం

# గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యత



- ఉపాధి హామీ నిధులను పూర్తి వినియోగం
- సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి - సూర్య వాస్తవం**

జలధార-జలహారతి పనుల్లో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జలధార పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జలధార-జలహారతి పనుల పురోగతిపై ముఖ్యమంత్రి శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా జలధార పనులు చేపట్టాలన్నారు. ఈ నిధుల విని యోగంలో అలసత్వాన్ని ప్రదర్శించవద్దన్నారు. నీటి మిగులు బేసిన్ల నుంచి తక్కువ నీటి లభ్యత ఉన్న బేసిన్లను అనుసంధానం చేసే పనులను చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. జలధార పనుల కింద చెక్ డ్యామ్‌లు, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్‌లు, కాంటూర్ కందకాల పునరు ద్ధరణ పనుల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. చిన్న వాగుల అభివృద్ధికి.. వాల్మీకిపురం వాగు అభివృద్ధి మోడల్ పరిశీలించాలని సూచించారు. నీటి భద్రత విషయంలో ప్రతీ జిల్లా ఒక వినూత్నమైన విధానాన్ని అమలు చేయాలని చెప్పారు. జలధార మొదటి విడత పనులు పూర్తయిన తర్వాత చెక్ డ్యామ్‌లు, ఫామ్ పాండ్‌లు, చెరువులకు గండ్లు పడకూడదన్నారు. నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా కాలువలు, కరకట్టలలో అడ్డంకులు తొలగించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. జలధార వల్ల

- మిగతా 2లో..

## రేపు సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

- 15 నుంచి రెండు రోజుల పాటు పర్యటన
- సిఐఐ పెట్టుబడుల సన్నాహక రోడ్ షోలో పాల్గొననున్న సిఎం
- సింగపూర్ ప్రధాని, మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సీఎం బృందం వరుస భేటీలు

2

## తెలుగు కళాకారులకు అవార్డులు గర్వకారణం

- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**అమరావతి - సూర్య వాస్తవం:**

భారతీయ కళా రూపాల పరిరక్షణలో విశిష్ట సేవలందించిన కళాకారులకు ప్రదానం చేసే ప్రతిష్టాత్మక కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డులకు తెలుగు రాష్ట్రాలకు చెందిన 18 మంది కళాకారులు ఎంపిక కావడం గర్వకారణమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడెమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ నాటక రంగానికి చేసిన సేవలను గుర్తించి పురస్కారానికి ఎంపిక చేయడం సంతోషకరమని, రంగస్థలంపై పౌరాణిక నాటకాలలో శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, హరిశ్చంద్రుడు లాంటి పాత్రలు పోషించి ప్రేక్షకులను మెప్పించారని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రసిద్ధ కూచిపూడి నృత్యకారులు పసుమర్తి రత్తయ్యశర్మ కేంద్ర నాటక అకాడమీ అందించే ప్రతిష్టాత్మక ఫెలోషిప్ కు ఎంపిక కావడం మరింత ఆనందాన్నిచ్చిందన్నారు. కూచిపూడి నృత్యంతో పాటు యక్షగాన

- మిగతా 2లో..


2

## అయోధ్య రామాలయంలో దొంగలు పడ్డారు !

- రూ.7 కోట్ల విరాళాలు మాయం
- ఉద్యోగి ఇంటి నుండి నగదు స్వాధీనం
- సిట్‌తో దర్యాప్తునకు ట్రస్టు విజ్ఞప్తి


3

## రక్షణ రంగంలో డీఆర్డీఓ మరో మైలురాయి

- బాలిస్టిక్ క్షిపణి దాడులకు భారత్ చెక్

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి



## స్టీల్ ప్లాంట్ ప్రమాదం 10 కి చేరిన మృతుల సంఖ్య

**విశాఖ - సూర్య వాస్తవం:** : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో మృతుల సంఖ్య పదికి చేరుకుంది. సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డి.సూరిబాబు అనే స్టీల్ ప్లాంట్ ఉద్యోగి మృతి చెందారు. అతనికి భార్య వరలక్ష్మి, పిల్లలు లోకేష్, పరిమళ ఉన్నారు. కాగా ఇటీవలే విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఉక్కు ద్రవం కార్మికులపై పడి తొమ్మిది మంది మృతి చెందిన సంగతి విదితమే. ఈ ప్రమాదంలో పలువురికి తీవ్రగాయాలయ్యాయి. తాజాగా మరొకరు మరణించడంతో ఆ సంఖ్య పదికి చేరుకుంది.

# అప్రమత్తత అవసరం

- హైదరాబాద్‌లో భారీ వర్షం
- పలు ప్రాంతాల్లో రహదారులు జలమయం
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వెళ్లాలని సీఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్ - సూర్య వాస్తవం:**

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ, సనత్ నగర్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, బోరబండ, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి, హైదర్ నగర్, ప్రగతినగర్, మూసాపేట్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. శంషాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారి జలమయమై చెరువును తలపిస్తోంది. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో రాకపోకలకు వాహన దారులు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం

- మిగతా 2లో..

### ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

# విదేశీ పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ – సూర్య వాస్తవం**

భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఫ్రాన్స్, స్లోవేకియాలలో మోదీ పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయా దేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలపై చర్చలు జరపడంతోపాటు ఫ్రాన్స్‌లో జరిగే జీ7 దేశాల సదస్సులో కడా పాల్గొంటారు. ఈ సదస్సులో వివిధ దేశాధినేతలతో సమావేశమవుతారు. ఇందుకోసం న్యూఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి శనివారం ప్రధాని ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్లారు. 1993 తర్వాత భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించనుండటం ఇదే మొదటిసారి. 14, 15 తేదీల్లో మోదీ స్లోవేకియాలో పర్యటిస్తారు. అక్కడి అధ్యక్షుడు పీటర్ పల్లెగ్రినితోపాటు ప్రధాని రాబర్ట్ ఫికోతో సమావేశమవుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించి, పలు ఒప్పందాలు కుదుర్చుకుంటారు. అనంతరం ఫ్రాన్స్ చేరుకుంటారు. 16, 17 తేదీల్లో ఫ్రాన్స్‌లోని ఈవియన్‌లో ఉంటారు. అక్కడ జరిగే జీ7 దేశాల సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సుకు విదేశీ నేతలు, ప్రతినిధులు హాజరవుతారు. వారితో దక్షిణాది ప్రపంచం గురించి చర్చిస్తామని మోదీ తెలిపారు. అనంతరం 18వ తేదీన ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో జరిగే వివాటెక్ 2026 సదస్సులో పాల్గొంటారు.

### గొలుసుకట్టు చెరువుల

# పునరుద్ధరణకు ప్రాధాన్యత

(మొదటిపేజీ తరువాయి)

కలిగే లాభాలను ఇరిగేషన్, అవేర్ వంటి సంస్థలు ఎప్పటికప్పుడు అంచనా వేయాలన్నారు. జిల్లాల వారీగా భూగర్భ జలాల పునరుద్ధరణ లెక్కలను సిద్ధం చేయాలని చెప్పారు. జలధార కార్యక్రమంలో స్థానికులు, రైతులు, నీటి సంఘాలను భాగస్వాములు చేయాలని, దీనికి ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### తెలుగు కళాకారులకు

# అవార్డులు గర్వకారణం

(మొదటిపేజీ తరువాయి)

బాణీ పరిరక్షణలో రత్తయ్య శర్మ సేవలకు దక్కిన గుర్తింపని పేర్కొన్నారు. 2024 ఏడాదికి కొమండూరి శేషాద్రి, రాజేశ్వరి సాయినాథ్, సూర్యనారాయణ కుమార్, ఓలేటి రంగమణి, 2025 సంవత్సరానికి పంతుల రమ, డి. శ్రీనివాస్, నాగజ్యోతి, సింధె చిదంబరరావు, వీరితో పాటు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కారాలకు ఎంపికైన లహరి కొలచెల, పేరి త్యాగరాజు, అజయ్ శ్రీనివాస్ చక్రవర్తి, షేక్ మహబూబ్ సుభాని, బి.సుచిత్ర, వేదాంతం సిద్ధేంద్ర వరప్రసాద్, పావని పసుమర్తిలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

### అయోధ్య రామాలయంలో

# దొంగలు పడ్డారు !

**- రూ.7 కోట్ల విరాళాలు మాయం**
**- ఉద్యోగి ఇంటి నుండి నగదు స్వాధీనం**
**- సిట్‌తో దర్యాప్తునకు ట్రస్టు విజ్ఞప్తి**

**లక్నో – సూర్య వాస్తవం:** బిజెపి డబుల్ ఇంజిన్ సర్కార్ ఏలుబడిలో అవినీతి, అక్రమాలు అంతేలేకుండా పోతోంది. ఆఖరకు అయోధ్యలోని బాలరాముడి ఆలయంలోనూ అనేక అక్రమాలు ఒక్కటొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలో తాజా అయోధ్యకు అందిన విరాళాల్లో పెద్ద మొత్తంలో కాజేసిన ఘటన బహిర్గతమైంది. రామాలయ నిర్మాణం కోసం వచ్చిన విరాళాల్లో దాదాపు రూ.7 కోట్ల మొత్తానికి లెక్కాపత్రం లేకుండా పోయిందని తేలింది. ఈ నిధులను ఎవరు కాజేశారన్న ప్రశ్న ఇప్పుడు ట్రస్టు పెద్దలను వేధిస్తోంది. ఈ ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో దర్యాప్తు జరిపించి దోషులను శిక్షించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ నేతృత్వ బిజెపి ప్రభుత్వాన్ని శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు రంగంలోకి దిగారు. మీనాపూర్ థాకూరన్ ఫాల్గుణి గ్రామంలో ఆలయ ఉద్యోగి లవ్‌కుశ్ మిశ్రా నివాసంలో దాదాపు రూ.12 లక్షల నగదును పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ సమక్షంలోనే ఈ సోదాలు జరిగాయి. ఆలయ పాలనా యంత్రాంగంలో ఉద్యోగం సంపాదించుకోవడానికి ముందు మిశ్రా కారు మెకానిక్‌గా వుండేవాడని స్థానికులు తెలిపారు. ఈ ఉద్యోగం వచ్చిన తర్వాత అనతికాలంలోనే మిశ్రా ఆర్థిక పరిస్థితి గణనీయంగా మారిపోయిందన్నారు. కాగా ఆలయ విరాళాలు రూ.5 నుండి రూ.7 కోట్ల వరకు మాయమయ్యాయని సమాజ్‌వాదీ పార్టీ నేత, మాజీ మంత్రి పవన్ పాండే ఈ నెల 7న పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా వుండడాన్ని సమాజ్‌వాదీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. మరోవైపు దీనిపై సిబిఐ దర్యాప్తు జరిపించాలని కోరుతూ ఈ నెల 9న బిజెపి నేత డాక్టర్ రవీందర్ సింగ్ ప్రధానికి లేఖ రాయడం గమనార్హం. లక్నో కోర్టులోనూ పిల్ దాఖలైంది. దీనిపై వచ్చేవారం విచారణ జరగాల్సి వుంది. ఆలయ మాజీ అకౌంట్స్ ఇన్‌చార్జి మహిపాల్ సింగ్ మాట్లాడుతూ ఇలా విరాళాలు మాయమవడం నిత్యకృత్యమని వ్యాఖ్యానించారు. ఇలాంటి చౌర్యం గురించి తాను చంపత్‌రాయ్‌కు, మరో ట్రస్టు సభ్యుడు గోపాల్‌కు తెలియచేశానని, ఆ మరుసటి రోజునే తనను ఉద్యోగం నుండి తొలగించారని ఆయన చెప్పారు. పైగా 8నెలల కిందటి ఆలయ సిసిటివి ఫుటేజీని కూడా తొలగించారని తెలిపారు.

# గడువుకు ముందే పంజాబ్ ఎన్నికలు

**- పార్టీ కార్యాకర్తలు ప్రచారంలోకి దిగండి**
**- నవంబర్‌లోనే ఎన్నికలు జరిగే ఛాన్స్**
**- ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సంకేతాలు**

**చండీగఢ్ – సూర్య వాస్తవం:** పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు గడువు కంటే ముందుగానే జరిగే అవకాశం ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంకేతాలిచ్చారు. 2027 ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉండగా, 2026 నవంబర్‌లోనే ఎన్నికలు జరగవచ్చని అన్నారు. 'ఆప్' ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్ కొనసాగుతారని ప్రకటించారు. బటిండాలో శనివారంనాడు జరిగిన రోడ్‌షోలో కేజ్రీవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు తక్షణం ఎన్నికల ప్రచారానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముందస్తు ఎన్నికలకు కారణాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి మద్దతుగా నిలిచిన ఓటర్లకు కేజ్రీవాల్ కృతజ్ఞతలు తెలిపారు. బర్నాలా, మోగా, బటాలా, బటిండా మున్సిపల్ కార్పొరేషన్లకు మేయర్లుగా ఆప్ కౌన్సిలర్లు ఎన్నికయ్యారని, పార్టీ పాలనపై ప్రజలకున్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తోందని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్ కొనసాగుతారని, మరోసారి మాన్ సీఎం అయ్యేందుకు పార్టీ కార్యకర్తలందరూ కృషి చేయాలని కేజ్రీవాల్ కోరారు. గత నాలుగేళ్లుగా పంజాబ్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని, మద్దతును సాధించిందని అన్నారు. పార్టీల పేరు చెప్పకుండా విపక్షాలపై కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. ఒకటి 'చిట్టా పార్టీ', మరొకటి 'ఫైటింగ్ పార్టీ', మూడో పార్టీ 'ఈడీ పార్టీ' అని అభివర్ణించారు. డ్రగ్స్ సమస్యలు, అంతర్గత పోరాటాలు, సెంట్రల్ ఏజెన్సీలతో ప్రత్యర్థులను భయపెట్టే పార్టీలుగా వారిని పోల్చారు. ప్రజాసంక్షేమ, అభివృద్ధి కోసం పని చేసే పార్టీ ఆప్ మాత్రమేనని, పంజాబ్ నేతల్లో అత్యంత నిజాయితీ కలిగిన ముఖ్యమంత్రుల్లో భగవంత్ మాన్ ఒకరని ప్రశంసించారు. గత ప్రభుత్వాలు అవినీతి, కుంభకోణాల ఆరోపణలు ఎదుర్కొన్నాయని, మాన్ హయాంలో అలాంటి ఆరోపణలు ఒక్కటి కూడా లేవని అన్నారు. ఏవైనా తప్పులు చేసి ఉంటే ఈడీ, సీబీఐ చర్య తీసుకుని ఉండేవని అన్నారు.

పంజాబ్‌లో పలు సంక్షేమ పథకాలను ఆప్ అమలు చేస్తోందని, ఉచిత విద్యుత్, రూ.10 లక్షల వరకూ ఆరోగ్య బీమా ప్రజలకు అందిస్తోందని కేజ్రీవాల్ గుర్తుచేశారు. జూలై నుంచి అర్హత కలిగిన మహిళలకు ప్రతినెలా రూ.1,000 ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. షెడ్యూల్డ్ కులాల మహిళలకు రూ.1,500 చొప్పున ఇస్తామని తెలిపారు. కేజ్రీవాల్ రోడ్‌షోలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియా, పంజాబ్ ఆప్ అధ్యక్షుడు అమన్ అరోరా పాల్గొన్నారు.

### రేపు సింగపూర్‌కు

# సీఎం చంద్రబాబు

**- 15 నుంచి రెండు రోజుల పాటు పర్యటన**
**- సిఐఐ పెట్టబడుల సన్నాహక రోడ్ షోలో పాల్గొననున్న సిఎం**
**- సింగపూర్ ప్రధాని, మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సీఎం బృందం వరుస భేటీలు**

**అమరావతి – సూర్య వాస్తవం**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటించను న్నారు. 14 తేదీ ఉదయం 11.35 గంటలకు బెంగళూర్ నుంచి సిఎం సింగపూర్ బయల్దేరి వెళ్లనున్నారు. సింగపూర్ చేరుకున్న అనంతరం 15వ తేదీన సింగపూర్ కాలమానం ప్రకారం ఉదయం 10.30 గంటలకు ఆ దేశంలోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో తొలుత సమావేశం అవుతారు. పర్యటనలో తొలిరోజు స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో జరిగే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు హాజరవుతారు. అనంతరం యూఎన్ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాక్లాడియా రాస్ బాచ్ తో విందు సమావేశంలో పాల్గొంటారు. సింగపూర్ సీనియర్ మంత్రి లో యెన్ లింగ్‌తో సమావేశం అవుతారు. తర్వాత గూగుల్ క్లౌడ్ అధ్యక్షుడు కరణ్ భజ్వా, జీఐసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ అడ్వైజర్ లిమ్ సియాంగ్ గౌన్‌తో చర్చిస్తారు. వైసీహెచ్ లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రాబర్ట్ యాప్‌తోనూ, నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ టాన్ యెంగ్ చెయ్‌తో భేటీ అవుతారు. సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్‌తోనూ పలు అంశాలపై చర్చిస్తారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తోనూ భేటీ అవుతారు. సీఐఐ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందంతోనూ సమావేశం అవుతారు. హోం మంత్రి కె షణ్ముగమ్, మానవ వనరుల శాఖ మంత్రి టాన్ సీ లెంగ్‌తో చివరిగా భేటీ అవుతారు.

రెండవ రోజు పర్యటనలో భాగంగా 16వ తేదీ ఉదయం ఏపీఏసీ సెమికండక్టర్ రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. సుర్బానా జురాంగ్ అమరావతి ప్లానింగ్ సమావేశానికి హాజరవుతారు. అనంతరం సింగపూర్ ఉప ప్రధానమంత్రి, వాణిజ్య మంత్రి గాన్ కిమ్ యాంగ్ బృందంతో సమావేశం అవుతారు. తర్వాత 'వరల్డ్ సిటీస్ సమ్మిట్' లీడర్‌షిప్ ప్లీనరీలో పాల్గొని ప్రసంగిస్తారు. తర్వాత వరల్డ్ సిటీస్ సమ్మిట్ ఎగ్జిబిషన్ సందర్శిస్తారు. సింగపూర్ పెవిలియన్, ఇన్నోవేటర్ల అలయ్, గూగుల్ టెక్నాలజీస్ స్టాల్స్ ప్రధానంగా పరిశీలిస్తారు. సీట్రియమ్ సమావేశంలోనూ పాల్గొంటారు. పర్యటనలో చివరిగా సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ 2026 బిజినెస్ రోడ్ షోలో పాల్గొంటారు. సింగపూర్ పర్యటనకు సిఎం వెంట పురపాలక శాఖ మంత్రి నారాయణ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఈడిబి సిఇఒ షన్మోహన్, సీఆర్డీఏ అధికారుల బృందం వెళ్లనుంది. రాజధాని అమరావతి నిర్మాణ ప్రాజెక్టులు సహా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు సిఎం బృందం సింగపూర్ లో పర్యటించనుంది.

# సరిహద్దు జిల్లాలపై అధ్యయనం చేపట్టండి

**- జనాభా మార్పుపై ఉన్నత స్థాయి కమిటీకి అమిత్ షా ఆదేశాలు**

**న్యూఢిల్లీ – సూర్య వాస్తవం:** దేశ సరిహద్దు జిల్లాల్లో జనాభా మార్పులపై సమగ్ర అధ్యయనం చేయాలని 'ఉన్నత స్థాయి కమిటీ'ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా శనివారం ఆదేశించారు. శనివారం జనాభా మార్పు ఉన్నత స్థాయి కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అమిత్ షా మాట్లాడుతూ, సరిహద్దు ప్రాంతాల్లో, మెట్రో నగరాల్లో, పారిశ్రామిక పట్టణాల్లో పర్యటించాలని కమిటీని కోరారు. అక్రమ చొరబాట్లు, ఇతర అసహజ కారణాల వల్ల ఆయా ప్రాంతాల్లో వచ్చిన మార్పులను గురించి అంచనా వేయాలని కోరారు. అయితే గత నెలలో అక్రమ చొరబాట్లు, ఇతర అసహజ కారణాలతో దేశవ్యాప్తంగా జనాభాలో వచ్చిన మార్పులు గురించి అంచనా వేసి, ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలను సూచించేందుకు హోం శాఖ(ఎంహెచ్ఎ) నోటిఫికేషన్ ద్వారా ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. రిటైర్డ్ సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నవ్‌లేకర్ నేతృత్వంలోని ఈ కమిటీలో జనాభా కమిషనర్‌తో పాటూ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపిఎస్ అధికారి బాలాజీ శ్రీవాత్సవ, డాక్టర్ షామిక రవి సభ్యులుగా వుంటారు. కేంద్ర హోం శాఖ జాయింట్ సెక్రటరీ (ఫారినర్స్-1) ఈ కమిటీలో సభ్య కార్యదర్శిగా వుంటారు. అయితే గత నెల్లో ఈ కమిటీ ఏర్పాటును ప్రకటిస్తూ షా, జనాభా మార్పులు అనేది చాలా తీవ్రమైన అంశమని, ఇది దేశ సార్వభౌమత్వానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదని, దేశ రక్షణకు, శాంతి భద్రతలకు కూడా సంబంధించిన అంశమని చెప్పారు. అలాగే దేశంలో నివసిస్తున్న అక్రమ వలసదారులను గుర్తించడం, నిర్బంధించడం, బహిష్కరించడం కోసం ఒక క్రమబద్ధమైన, శాశ్వత యంత్రాంగాన్ని ప్రతిపాదించడం ఈ కమిటీ కీలక బాధ్యతలలో ఒకటని తెలుస్తోంది. ముఖ్యంగా సున్నితమైన సరిహద్దు ప్రాంతాలు, గణనీయమైన జనాభా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రాంతాలు, వలసలు అధికంగా ఉన్న ప్రాంతాలే లక్ష్యంగా ఈ కమిటీ పని చేయనుంది. అయితే ఈ కమిటీ చట్టబద్ధత, నిష్పక్షత గురించి పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎస్ఐఆర్‌ను ఉపయోగించి ఇటీవల జరిగిన ఎన్నికల్లో అనేక మంది ఓట్లను తొలగించిన సంగతి తెలిసిందే. అయితే కొత్తగా ఏర్పాటు చేసిన కమిటీ కూడా సిఫార్సుల పేరుతో వ్యతిరేకుల పౌరసత్వాన్ని, సంక్షేమాన్ని రద్దు చేస్తారనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు.

**ఎదురయ్యే సవాళ్లు**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అధ్యయనం ప్రధానంగా 'అక్రమ చొరబాట్లు', 'అసహజ జనాభా మార్పుల'ను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఈ ప్రక్రియలో మైనార్టీలు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అక్రమ వలసదారులను గుర్తించే క్రమంలో, తరతరాలుగా ఇక్కడే నివసిస్తున్న వారు కూడా తమ పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిన ఒత్తిడికి లోనయ్యే ప్రమాదం ఉంది. పాత పత్రాలు లేని పక్షంలో వారు వేధింపులకు గురయ్యే అవకాశం ఉంటుంది. అలాగే "అసహజ జనాభా మార్పులు" పేరుతో ఒక మతానికి చెందిన వారిని లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉంది. ఇది సమాజంలో మైనార్టీల పట్ల అనుమానాలను పెంచి, సామాజిక ఐక్యతను దెబ్బతీసే ప్రమాదమూ లేకపోలేదు. ఇప్పటికే 'ఎస్ఐఆర్'ను ఉపయోగించి ఓట్ల తొలగింపు జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే గిరిజన ప్రాంతాల్లో జనాభా మార్పుల అధ్యయనం పేరుతో వారి ప్రత్యేక సామాజిక వ్యవస్థల్లో బయటి వ్యక్తుల జోక్యం పెరగవచ్చు. సరిహద్దు ప్రాంతాల్లో అనేక గిరిజన తెగలకు సరైన గుర్తింపు కార్డులు లేదా పత్రాలు ఉండవు. అధ్యయనం పేరుతో పత్రాల కోసం ఒత్తిడి చేస్తే, వారు అక్రమ వలసదారులుగా ముద్ర వేసే ప్రమాదమూ లేకపోలేదు. ఈ కమిటీ పర్యటనలు, అధ్యయనాల వల్ల సాధారణ పౌరులు కూడా అనుమానితులుగా చూడబడే అవకాశం ఉంది. దీంతో చిన్న పొరపాటు జరిగినా పౌరసత్వం పోతుందనే భయం వారిని వెంటాడుతుంది. దేశ భద్రత కోసం చొరబాట్లను అరికట్టడం అవసరమే అయినప్పటికీ, ఆ ప్రక్రియలో నిజమైన భారతీయులు బలి కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ కమిటీ నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే, అది దేశంలోని మైనారిటీలు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల హక్కులకు తీరని నష్టం కలిగే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# రక్షణ రంగంలో డీఆర్డీఓ మరో మైలురాయి

**- బాలిస్టిక్ క్షిపణి దాడులకు భారత్ చెక్**

**న్యూఢిల్లీ – సూర్య వాస్తవం :** దేశ రక్షణ రంగంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. శత్రుదేశాల నుంచి ఎదురయ్యే విభిన్న క్షిపణి ముప్పులను సమర్థవంతంగా తిప్పికొట్టేలా సరికొత్త టెక్నాలజీతో రూపొందించిన మల్టీలేయర్ బాలిస్టిక్ మిసైల్ డిఫెన్స్ (దీపిక) వ్యవస్థను, యాంటీ షిప్ వార్‌ఫేర్ సాంకేతికతను డీఆర్డీవో విజయవంతంగా పరీక్షించింది. ఈ అద్భుత ప్రయోగాల విజయంతో దీర్ఘశ్రేణి, ఖండాంతర బాలిస్టిక్ క్షిపణుల దాడులను గాల్లోనే అడ్డుకునే అరుదైన సామర్థ్యం భారత్‌కు లభించినట్లయింది. ఈ మైలురాయి ప్రయోగాల్లో భాగంగా డీఆర్డీవో ఇటీవల జూన్ 10, 11 తేదీల్లో వరుసగా మూడు ఫ్లైట్ టెస్ట్‌లను నిర్వహించింది. ఈ మూడు పరీక్షల్లోనూ ఇంటర్‌సెప్టర్ క్షిపణులు నిర్దేశిత లక్ష్యాలను అత్యంత ఖచ్చితత్వంతో ఛేదించి, మల్టీలేయర్ బీఎండీ వ్యవస్థ యొక్క తిరుగులేని సామర్థ్యాన్ని నిరూపించాయి. ఈ అద్భుత విజయంతో ప్రపంచవ్యాప్తంగా అత్యాధునిక బీఎండీ రక్షణ సామర్థ్యం కలిగిన అగ్రదేశాల సరసన భారత్ చేరిందని డీఆర్డీవో వెల్లడించింది. దీనితో పాటు, నౌకాదళ బలాన్ని మరింత పెంచేలా సరికొత్త 'నావెల్ యాంటీ-షిప్ మిసైల్ మీడియం రేంజ్' (చీూూవీ-వీ=) తొలి పరీక్షను కూడా శాస్త్రవేత్తలు విజయవంతంగా పూర్తి చేశారు. రక్షణ రంగంలో సాధించిన ఈ వ్యూహాత్మక మైలురాయిపై కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రయో గానికి సంబంధించిన అద్భుతమైన ఫొటోలను ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' లో షేర్ చేస్తూ.. దేశ కీర్తిని పెంచిన డీఆర్డీవో శాస్త్రవేత్తలను, నౌకాదళ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# సంపాదకీయం

## ఎల్‌నినో కార్యాచరణ ఏదీ

ఎల్‌నినో హెచ్చరికల నేపథ్యంలో పాలకులు అప్రమత్తం కావాల్సి ఉంది. ముఖ్యంగా సాగు, తాగునీరుతో పాటు, వ్యవసాయ విధానంపై ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కావాల్సి ఉండగా అంలాంటిదేమీ కనిపించడం లేదు. ఇప్పుడు దీని ప్రభావంతో భారతదేశానికి కరువు కాలం కమ్ముకొస్తుంది. దీనిపై ప్రజలను రైతులను అప్రమత్తం చేయడంతో పాటు, కార్యాచరణకు సిద్ధం కావాల్సి ఉంది. నైరుతి రుతు పవనాల రాకతో వర్షాలు పడతాయి.. వ్యవసాయం బాగుంటుందని ఆశిస్తున్న రైతులకు ఇది అశనిపాతం లాంటిదే. ఎల్ నినో వచ్చేసిందని.. ఈ రుతు పవనాల సమయంలో అది మరింత బలపడుతుందని భాతర వాతావరణ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఇదే సమయంలో ఎల్ నినో ప్రారంభం అయినట్లు జపాన్ వాతావరణ సంస్థ జూన్ 11వ తేదీన అధికారికంగా ప్రకటించటం విశేషం. పసిఫిక్ సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగటాన్ని ఎల్ నినో అంటారు. సముద్ర ఉపరితల జలాల ఉష్ణోగ్రత సహజంగా 3.4 డిగ్రీలుగా ఉంటుంది. ఇప్పుడు అది పాయింట్ 5 శాతం పెరిగింది. అంటే సముద్రం నీరు ఉండాల్సిన వేడి కంటే అధిక వేడిగా ఉన్నాయి. దీన్ని ఎల్‌నినో అంటారు. జూన్ నుంచి ఆగస్ట్ మధ్య కాలంలో ఎల్‌నినో మరింత బలపడుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. జూలై మధ్య నుంచి తూర్పు పసిఫిక్ అంతటా విస్తరిస్తుందని.. ఇదంతా రుతు పవనాల కాలంలోనే జరుగుతుందని వాతావరణ శాఖ నివేదిక స్పష్టం చేస్తుంది. సహజంగా నైరుతి రుతు పవనాల సీజన్ లో చల్లటి వాతావరణంతోపాటు నికరంగా వర్షాలు పడతాయి. ఎల్‌నినో ప్రభావంతో సముద్రం నీరు వేడెక్కటం వల్ల సముద్రం నుంచి భూమిపైకి వేడి గాలులు వీస్తాయి. భూమిపై ఎక్కువగా పొడి వాతావరణం ఉంటుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. వర్షపాతం తక్కువగా ఉంటుంది. దీంతో కరువు వస్తుంది. దీనికితోడు అక్కడక్కడ కుండపోత వర్షాలు ఉంటాయి. క్లౌడ్ బరస్టులు ఉంటాయి. దీని వల్ల విపత్తులు వచ్చే ప్రమాదం ఉంది. వర్షాలు తక్కువగా ఉండటం వల్ల నీళ్ల కొరత ఏర్పడుతుంది. మంచి నీళ్లకు.. సాగునీటికి ఇబ్బందులు తలెత్తుతాయి. వ్యవసాయానికి అవసరం అయిన నీళ్లు లేక పంటలు పండవు. ఆదాయం లేక రైతులు, రైతు కూలీలకు ఇబ్బంది వస్తుంది. ఎల్‌నినో అధికారంగా ప్రారంభం అయిన భారత వాతావరణ శాఖ ప్రకటనతో ప్రభుత్వాలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. రైతులు పంటలు సాగు చేసే విషయంలో అప్రమత్తంగా ఉండాలి. అన్నింటికి మించి పంటలకు సంబంధించి ఆరుతడి పంటలకు రైతులను ప్రోత్సాహించాలి.

సాగునీటి లభ్యత తక్కువగా ఉంటుంది కాబట్టి, వరి లాంటి పంటలకు రైతులు దూరంగా ఉండాలి. మనకున్న వనరులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కార్యాచరణ సిద్ధం చేయాలి. ఎల్‌నినోకు కారణం ఓ రకంగా చెప్పాలంటే పర్యావరణ విధ్వంసమే. మన చేజేతులా పర్యావరణ విధ్వంసానికి పాల్పడిన పాపానికి విపరీత వాతావరణ పరిస్థితులు ఎదుర్కోబోతున్నాం. వాతావరణ మార్పు, పర్యావరణ వ్యవస్థ నష్టం, భూమి ఎడారీకరణ వంటి తీవ్రమైన పరిణామాలతో మానవ-ప్రేరిత పర్యావరణ నష్టం పెరుగుతుంది. పర్యావరణాన్ని పరిరక్షించడం, భూమి మరియు ప్రకృతిని వాటి సహజ స్థితికి పునరుద్ధరించడం ఇప్పుడు అంరి తక్షణ కర్తవ్యం కావాలి. భూమిని రక్షించడానికి, పునరుద్ధరించడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. పర్యావరణ విధ్వంసం నిరంతరంగా సాగడంవ వల్ల మన భూమి భవిష్యత్తు ప్రమాదంలో పడింది. ఎడారీకరణ, భూమి క్షీణత, కరువు అనేది మన కాలంలోని అత్యంత ముఖ్యమైన పర్యావరణ సవాళ్లలో ఒకటి. ఇటీవలే జూన్ 5న పపంచ పర్యావరణ దినోత్సవం జరుపు కున్నాం. అయినా మనలో మార్పు కానరావడం లేదు. చెరువులను మింగేస్తున్నాం. ప్లాస్టిక్ భూతాన్ని భూమిపైకి వదిలేస్తున్నాం. మన పర్యావరణాన్ని రక్షించడానికి ప్రపంచవ్యాప్త అవగాహన, కార్యాచరణను ప్రోత్సహించడానికి మాటలతో సరిపెడుతున్నాం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణంపై దృష్టి సారించి, ఏటా చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి ఎల్‌నినో ప్రభఆవాలు వచ్చే వచ్చేవి కావు. ఇప్పటికైనా మనమంతా భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తి, పద్ధతులపై దృష్టి సారించాలి. మన భవిష్యత్తు, మన తరం, భూమి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు ఆ వైపు కార్యాచరణను రూపొందించి కచ్చితంగా అమలు చేయాలి. పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు, సైన్సు సంస్థలు ఎల్‌నినో దుష్ఫలితాలపై విస్తృతంగా ప్రచారంనిర్వహించాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా యువతను ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలి. ద ఈ నిని ప్రజా ఉద్యమంగా దిశా నిర్దేశం చేయాలి. అన్ని పర్యావరణ పరిరక్షణ సంస్థలు, వ్యక్తులు ఒక ఉద్యమంలా ఐక్యంగా పనిచేయడం ద్వారా ధరిత్రిని కాపాడుకోవాలి. ఈ క్రమంలో తక్షణంగా ప్రస్తుత విపత్తును తట్టుకునే కార్యాచరణకు రంగం సిద్ధం చేయాలి. కేంద్రం తక్షణమే రాష్ట్రాలతో సంప్రతింపులు జరిపి వ్యవసాయ స ంక్షోభ నివారణకు చర్యలు తీసుకోవాలి. తాగునీటి సమస్యపైనా చర్చించాలి.

# నీట్ పేపర్ లీక్, నిరుద్యోగంపై
# కాంగ్రెస్ దేశవ్యాప్తం ప్రచారం

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం :**
మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి యువతకు ఉద్యోగకల్పన చేపట్టలేదు. దీంతో దేశవ్యాప్తంగా ఉన్న యువత నిరాశ చెందింది. ఈ నేపథ్యంలో వరుసగా సిబిఎస్ఇ, నీట్ పరీక్షా పేపర్ల లీకేజీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని బట్టబయలు చేసింది. దీంతో దేశంలోని యువతను చేరుకునేందుకు కాంగ్రెస్ ప్రణాళికాబద్ధంగా కృషి చేసేందుకు ప్రయత్నిస్తోంది. యువతను చేరుకునే ప్రయత్నంలో భాగంగా పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా, నీట్ పరీక్షల్ని వికేంద్రకరణ చేయాలని, పరీక్షా రుసుములను రద్దు చేయాలని, పరీక్షల్లో పదేపదే జరుగుతున్న అక్రమాలకు బాధ్యతను వహించాలని వంటి అంశాలపై యువతకు అవగాహన కల్పించేందుకు, వారిని చైతన్యపరిచేందుకు విద్యార్థుల సదస్సుల్ని నిర్వహిస్తామని కాంగ్రెస్ శనివారం ప్రకటించింది. ఈ దేశవ్యాప్త ప్రచారానికి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ నేతృత్వం వహించనున్నారు. జూన్ 17న కోటాలో జరిగే విద్యార్థుల సదస్సుతో ప్రచారం ప్రారంభం కానుంది. ఆ తర్వాత జూలై 10న ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్)లో, జూలై 11న పాట్నా, ఢిల్లీలో జూలై 14న విద్యార్థులతో సమాశాలు జరగనున్నాయి. ఈ ప్రచారం విడతల వారీగా జరగనుంది. మొదటి దశలో పేపర్ లీక్‌లు, పరీక్షల్లో అవకతవకలు, నిరుద్యోగం, విద్యార్థులు, ఉద్యోగార్థుల ప్రయోజనాలను పరిరక్షించడంలో కేంద్రం విఫలమవ్వడం వంటి అంశాలపై మొదటి విడత ప్రచార కార్యక్రమం జరుగుతుంది అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్ ప్రకటించారు. కాంగ్రెస్ చేపట్టిన ఈ ప్రచారం వల్ల పరీక్షల కుంభకోణాల వల్ల ప్రభావితమైన విద్యార్థుల్ని, అభ్యర్థుల్ని, యువజన సంఘాలను, విద్యావేత్తలను ఏకం చేస్తుందని వేణుగోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రశ్నపత్రాల లీకులు, పెరుగుతున్న పరీక్షల ఖర్చులు, నిష్పక్షపాతమైన, పారదర్శకమైన నియామక విద్యా వ్యవస్థను నిర్ధారించడంలో ప్రభుత్వ వైఫల్యం కారణంగా లక్షలాది మంది యువ భారతీయుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నీట్, సిబిఎస్ఇ పరీక్షల్లో జరిగిన అవకతవకలపై కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. అలాగే కాంగ్రెస్ పార్టీ, భారత యువత ఎదుర్కొంటున్న సంక్షోభంపై పార్లమెంటులో సమగ్ర చర్చను కోరుతుంది. వారి ప్రయోజనాలు, హక్కులు, భవిష్యత్తును పరిరక్షించేందుకు శాసనపరమైన చర్యలను ప్రతిపాదిస్తుంది అని వేణుగోపాల్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ యూత్ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ విభాగాల ద్వారా విద్యార్థులను సమీకరిస్తాం అని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఈ ప్రచారం మరింత విస్తరించడానికి క్యాంపస్‌ల్ని సందర్శించడం, కోచింగ్ కేంద్రాలు, విశ్వవిద్యాలయాలు, పాఠశాల విద్యార్థులో సంభాషించడం జరుగుతుంది. వీటితోపాటు సోషల్‌మీడియా ప్రచారం ఉంటుంది. రాజకీయ అనుబంధాలకు అతీతంగా విద్యార్థులను ఏకం చేయడం, పరీక్షా అవకతవకల వల్ల ప్రభావితమైన వారు తమ అనుభవాలను పంచుకోవడానికి, వీటిపై జవాబుదారీతనం కోరడానికి ఒక వేదికను అందించడమే ఈ ఉద్యమం లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. పేపర్ లీక్‌లు, నియామకాలలో జాప్యం, నిరుద్యోగం వంటి అంశాలపై రాహుల్ గాంధీ నిరంతరం ఆందోళన వ్యక్తం చేశారు, విద్యార్థులు, యువతతో ఆయన జరిపిన సంభాషణలలో ప్రతిభ, న్యాయం, సమాన అవకాశాల వంటి అంశాలను ప్రధానాంశాలుగా ముందుకొచ్చాయని కాంగ్రెస్ సీనియర్ నేత వేణుగోపాల్ పేర్కొన్నారు.

# ఇంకా ఏదీ ఖరారు కాలేదు

**వాషింగ్టన్, టెహ్రాన్, - సూర్య వాస్తవం :**
అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. ఇరాన్‌తో జరుగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలికే ఒప్పందం త్వరలోనే కుదిరే అవకాశముందని ప్రకటించినప్పటికీ ఆ విషయాన్ని ఇరాన్ తోసిపుచ్చింది. చర్చలు కొనసాగుతున్నాయనీ, అయితే ఇంకా ఎలాంటి తుది నిర్ణయమూ తీసుకోలేదని ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి స్పష్టం చేశారు. దీంతో మధ్యప్రాచ్యంలో ఇప్పటికీ అనిశ్చితి కొనసాగుతోంది.




**ట్రంప్ ఏమన్నారు?**
ఇరాన్‌పై మరోసారి భారీ సైనిక దాడులు చేయాలని అమెరికా సిద్ధమైందని హెచ్చరించిన ట్రంప్.. అనంతరం చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించామని చెప్పారు. "ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలు తయారు చేయకూడదన్నదే మా ప్రధాన లక్ష్యం. ఆ దిశగా గొప్ప ఒప్పందం కుదిరే దశలో ఉంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఒప్పంద పత్రాలు దాదాపు సిద్ధంగా ఉన్నాయనీ, కొన్ని రోజుల్లోనే వాటిపై సంతకాలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. యూరప్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశముందని కూడా వెల్లడించారు. ఇరాన్ సుప్రీం లీడర్ కూడా ఈ ఒప్పందాన్ని ఆమోదించారని ట్రంప్ ధృవీకరించారు. ఒప్పందంపై సంతకాలు పూర్తి కాగానే ఇరాన్‌పై ఉన్న దిగ్బంధాన్ని అమెరికా తక్షణమే ఎత్తివేస్తుందని, దీనివల్ల చమురు ధరలు భారీగా పడిపోతాయని అంచనా వేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ ఒప్పందం ప్రకారం అణు ఆయుధాలను అభివృద్ధి చేయబోమని, వాటిని కలిగి ఉండబోమని ఇరాన్ అంగీకరించిందని ట్రంప్ చెప్పడం గమనార్హం. ఇరాన్‌తో కుదిరే ఈ అధికార ఒప్పందం పూర్తయ్యే వరకు అమెరికా, మిత్రదేశాలు అమలు చేస్తున్న నౌకాదళ దిగ్బంధం (నావల్ బ్లాకేడ్) యథావిధిగా కొనసాగుతుందని ట్రంప్ తన సోషల్‌ట్రూత్‌లో స్పష్టం చేశారు. తుది ఒప్పంద పత్రాలపై సంతకాలకు సంబంధించిన తేదీ, ప్రదేశ వివరాలను త్వరలో ప్రకటిస్తామని ఆయన వివరించారు.

**ఇరాన్ స్పందన**
అయితే ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ జాగ్రత్తగా ఖండించింది. ఒప్పంద ముసాయిదాలో ఎక్కువ భాగం సిద్ధమైనప్పటికీ, అమెరికా చివరి నిమిషంలో కొత్త డిమాండ్లు పెడుతోందని బఘాయి ఆరోపించారు. తమ "రెడ్ లైన్స్" నుంచి వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. ఇరాన్ ప్రధానంగా తన అణు కార్యక్రమంపై అధిక పరిమితులను అంగీ కరించేందుకు సిద్ధంగా లేదనే సంకేతాలు ఇస్తోంది. అలాగే క్షిపణి కార్యక్రమం, ప్రాంతీయ మిత్ర బలగాలకు మద్దతు వంటి అంశాల్లో కూడా రాజీకి ఆస్కారం తక్కువగా కనిపిస్తోంది.?

**కొనసాగుతున్న ఉద్రిక్తతలు**
ఒప్పంద చర్చలు జరుగుతున్నప్పటికీ, మధ్యప్రాచ్యంలో పరిస్థితులు మాత్రం ఇంకా ఆందోళనకరంగానే ఉన్నాయి. అమెరికా, ఇరాన్ ఒకదానిపై ఒకటి దాడులు చేసుకుం - టున్నాయి. దక్షిణ ఇరాన్‌లోని రాడార్, నిఘా కేంద్రాలపై అమెరికా దాడులు చేయగా, ప్రతిగా బహ్రెయిన్, కువైట్, జోర్డాన్‌లలోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు చేసింది. కాగా ట్రంప్ ప్రకటనల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు ఒక్కసారిగా తగ్గాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు 89 డాలర్లకు పడిపోయి, ఒక్క రోజులోనే 4.4 శాతం క్షీణించింది. హోర్ముజ్ జలసంధి మళ్లీ పూర్తిగా తెరుచుకుంటుందనే ఆశలు ఇందుకు కారణమ య్యాయి. ప్రపంచ చమురు, సహజ వాయువు రవాణాలో కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ దాదాపు మూసివేయ డంతో గత కొన్ని నెలలుగా అంతర్జాతీయ వాణిజ్యం తీవ్ర ప్రభావాన్ని ఎదుర్కొంటున్న విషయం విదితమే.

**అమెరికా--ఇరాన్ వైఖరులు**
అమెరికా ప్రధానంగా ఇరాన్ అణ్వాయుధాల అభివృద్ధిని పూర్తిగా విరమించుకోవాలని కోరుతోంది. అలాగే యురేనియం నిల్వలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని, హోర్ముజ్ జలసంధిలో స్వేచ్ఛాయుత నౌకాయానానికి హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. అదే సమయంలో నౌకలపై టోల్ వసూలు చేసే హక్కు, జలసంధిపై పూర్తి సైనిక నియంత్రణ, మధ్యప్రాచ్యం నుంచి అమెరికా బలగాల సంపూర్ణ ఉపసంహరణ వంటి డిమాండ్లను వాషింగ్టన్ తిరస్క రిస్తోంది. మరోవైపు ఇరాన్ మరింత విస్తృత స్థాయిలో ఆర్థిక ఆంక్షల సడలింపు, విదేశాల్లో నిల్వ ఉన్న ఆస్తుల విడుదల, భవిష్యత్తులో సైనిక దాడులు జరగబోవన్న హామీ, అంతర్జాతీయ భద్రతా హామీలను కోరుతోంది. కాగా మధ్యవర్తులు ఒప్పందంలోని చివరి అంశాలను ఖరారు చేసే పనిలో ఉన్నారు.

ఇరు దేశాలు గతంలో ఎన్నడూ లేనంతగా ఒప్పందానికి దగ్గరైనప్పటికీ, దీనికి ఇంకా అధికారిక ఆమోదం అవసరమని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. అయితే ఈ ఒప్పందం అమలులోకి వస్తే మధ్యప్రాచ్యంలో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ఫుల్‌స్టాప్‌పడి గణనీయమైన ఉపశమనం లభించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.?

**60 రోజుల కాల్పుల విరమణ**
ప్రతిపాదిత ఒప్పందం ప్రకారం అమెరికా, ఇరాన్ దేశాలు ప్రస్తుతం అమల్లో ఉన్న కాల్పుల విరమణను మరో 60 రోజుల పాటు పొడిగిస్తాయి. శాశ్వత ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్న సమయంలో పరస్పర అంగీకారంతో ఈ గడువును మరింత పొడిగించే అవకాశం ఉంటుంది.

# భారత్ -- నేపాల్‌ల మధ్య సరిహద్దు రైల్వే

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం :**
భారత్- నేపాల్‌ల మధ్య సరిహద్దు రైల్వే అనుసంధానం కోసం, నేపాల్‌లోని జనక్‌పూర్- ఉత్తరప్రదేశ్ అయోధ్య మార్గంలో ప్రయాణీకుల రైల్వే సేవల కోసం ఇరు దేశాలు చర్చించాయి. ఈ రెండు దేశాల మధ్య జరిగిన చర్చలు జూన్ 11 - - 12 తేదీలలో ఇక్కడ జరిగిన 10వ ప్రాజెక్ట్ స్టీరింగ్ కమిటీ, 8వ జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశాలలో భాగంగా జరిగాయని ఖాట్మాండ్‌లోని భారత రాయబార కార్యాలయం శుక్రవారం తెలిపింది. జనక్‌పూర్-అయోధ్య మార్గంలో ప్రయాణికుల రైలు సేవలను ప్రారంభించడానికి సంబంధించిన ప్రామాణిక నిర్వహణ విధానాలపై ఇరుపక్షాలు చర్చించాయి. సీత జన్మస్థలం జనక్‌పూర్, బాలరామున్ని ప్రతిష్ఠించినది అయోధ్య. జనక్‌పూర్- అయోధ్య రైల్వే లైన్‌తో ఈ రెండు దేశాలను యాత్రికులు సందర్శించడానికి వీలవుతుంది. అందుకే భారత్- నేపాల్ ఇరుపక్షాలు ఈ రైల్వే లైను నిర్మించడానికి సుముఖత వ్యక్తం చేశాయని భారత కార్యాలయం వెల్లడించింది.



# అనంతలో అమానుషం

- చెన్నంపల్లిలో యువకుడిపై మారణాయుధాలతో విచక్షణారహిత దాడి
- చావు బతుకుల మధ్య ప్రభుత్వాస్పత్రికి తరలింపు
- పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆస్పత్రికి తరలింపు
- కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారుల ఆరా
- ఘటనపై కలెక్టర్ సీరియస్



**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లిలో దారుణం జరిగింది. శుక్రవారం సాయంత్రం 6.30 – 7 గంటల మధ్య మణికంఠ(28) అనే యువకుడిపై కొందరు మారణాయుధాలతో విచక్షణారహితంగా దాడి చేసి, హత్య చేసేందుకు ప్రయత్నించడం కలకలం సృష్టించింది. శరీరంపై ఇష్టారాజ్యంగా మారణాయుధాలతో దాడులు చేయడంతో అతని పరిస్థితి విషమించింది. అయితే విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చొరవ తీసుకొని బాధితుడికి అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రికి తరలించారు.

**కలెక్టర్ ఆనంద్ సీరియస్**

ఘటన విషయం తెలిసిన వెంటనే కలెక్టర్ ఆనంద్ సీరియస్ గా పరిగణించారు. బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించి ప్రాణాపాయం లేకుండా చూడాలని సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరిని ఆదేశించారు. దీంతో ఆమె రాత్రి 11 గంటల ప్రాంతంలో ఆస్పత్రిలోని అత్యవసర విభాగానికి చేరుకొని వైద్యులతో మాట్లాడారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నగర శివార్లలోని సవీరా ఆస్పత్రికి రిఫర్ చేశారు.

**ఏం జరిగిందంటే..**

చెన్నంపల్లికి చెందిన కొందరు వ్యక్తులు కొంత నగదు అప్పుగా ఇచ్చి, నలుగురు యువకులను అడవిలో రాళ్లు కొట్టే పనిలో పెట్టుకున్నట్లు తెలిసింది. ఏళ్ల తరబడి పనిచేస్తున్నా అప్పు తీరకపోగా.. వారితో పనులు చేయించుకుంటూ దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయం ఎలాగోలా జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ దృష్టికి రావడంతో ఇటీవల వారు గ్రామానికి చేరుకొని నలుగురు కార్మికుల్ని విముక్తి కల్పించారు. ఈ నేపథ్యంలోనే మణికంఠ అనే కార్మికుడిపై మారణాయుధాలతో విచక్షణారహితంగా దాడులు చేయడం సంచలనంగా మారింది. అయితే దాడులు చేసింది ఎవరు, ఎందుకు అనే పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఈ ఘటన కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల పెద్దల దృష్టికి కూడా వెళ్లినట్లు సమాచారం. అర్ధరాత్రి వరకు ఈ కేసు విషయంపై అటు ఢిల్లీ నుంచి, ఇటు అమరావతి నుంచి ఉన్నతస్థాయి అధికారులు ఎప్పటికపుడు జిల్లా కలెక్టర్ ఎస్పీ ఇతర అధికారులతో ఆరా తీయడం, పరిస్థితి తెలుసుకోవడం చర్చనీయాంశమైంది.


## నిరసన దీక్ష విరమించిన జేసీ ప్రభాకర్ రెడ్డి!



**తాడిపత్రి– సూర్య వాస్తవం :** పట్టణంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఉత్కంఠకు తాత్కాలికంగా తెరపడింది. పోలీస్ స్టేషన్ ఎదుట జేసీ ప్రభాకర్ రెడ్డి చేపట్టిన నిరసన దీక్షను ఆయన విరమించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు కేతిరెడ్డి పెద్దారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేయడంతో జేసీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. తాజా పరిణామాల నేపథ్యంలో పోలీ సులు కేతిరెడ్డి పెద్దారెడ్డిపై 196(1) బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు హామీ ఇవ్వడంతో జేసీ ప్రభాకర్ రెడ్డి తన దీక్షను ముగించారు. సోమవారం ఎస్పీ కార్యాలయం ముట్టడికి పిలుపుదీక్ష విరమించిన అనంతరం జేసీ ప్రభాకర్ రెడ్డి మీడియాలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. సమస్య ఇంకా పూర్తిగా సమసిపోలేదని, దీనిని ఎస్పీ కార్యాలయం వద్దే తేల్చుకుంటామని స్పష్టం చేశారు. టీడీపీ పార్టీతో సంబంధం లేకుండా కేవలం జేసీ కార్యకర్త అని నమ్మేవాళ్లు మాత్రమే సోమవారం ఎస్పీ కార్యాలయానికి తరలిరావాలి. తాడిపత్రిలో మేము ఉండాలా? లేదా? అనేది నేరుగా ఎస్పీని అడిగి తెలుసుకుంటామని జేసీ ప్రభాకర్ రెడ్డి తెలియజేసారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి


**- అనంతపురం కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు**



**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఓ. ఆనంద్, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించే విషయమై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అనంతపురం జిల్లా కన్వీనర్ సమర్పించిన వినతిపత్రాన్ని పరిశీలించిన కలెక్టర్, జిల్లాలోని గుర్తింపు పొందిన అక్రెడిటెడ్ జర్నలిస్టుల పిల్లలకు మానవతా దృక్పథంతో ఫీజు రాయితీ ఇవ్వాలని సూచించారు. జిల్లాలో కరువు పరిస్థితులు, జర్నలిస్టుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముఖ్యంగా బిలో పోవర్టీ లైన్ కేటగిరీలో ఉన్న అక్రెడిటెడ్ జర్నలిస్టుల పిల్లలకు 2026–27 విద్యా సంవ త్సరానికి ఫీజు రాయితీ కల్పించాలని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలను ఆదేశించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు, మండల విద్యాశాఖాధికారులు ఈ ప్రక్రియను పర్యవేక్షించి, అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వులు జిల్లాలోని జర్నలిస్టు కుటుంబాలకు ఉపశమనం కలిగించను న్నాయని జర్నలిస్టు సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రానున్న రోజుల్లో శింగనమల గడ్డపై వైసీపీ జెండా ఎగరడం ఖాయం

**- మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్**



**శింగనమల– సూర్య వాస్తవం :** రాబోయే రోజుల్లో శింగనమల నియోజకవర్గ గడ్డపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసిపి )జెండాను సగర్వంగా ఎగరేస్తాం" అని మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులతో జరిగిన." రెండేళ్ల పాలనలో బాబు వెన్నుపోటు" సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం పట్ల, ఆయన అందించిన సంక్షేమ పాలన పట్ల ప్రజల్లో చెరగని నమ్మకం ఉందన్నారు. తమ భుజాలపై జగనన్న జెండా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి, జగనన్న ఆశయాల జెండాను భుజాన ఎత్తుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో శింగనమల నియోజక వర్గంలో వైసిపి జెండాను ఎగరేయడమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. వైసిపి కార్యకర్తల్లో డాక్టర్ సాకే శైలజనాథ్ వ్యాఖ్యలతో స్థానిక నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్తేజం కొత్త ఉత్సాహం నెలకొంది. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శ్రేణులన్నీ కదం తొక్కాలని శైలజనాథ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు

# అయ్యా శైలజనాథ్ వెన్నుపోటు పొడిచింది కూటమీ ప్రభుత్వం కాదు మీ జగన్మోహన్ రెడ్డి

**- తెలుగుదేశం నాయకులు**




**శింగనమల– సూర్య వాస్తవం :** వెన్నుపోటు దినము అంటూ రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి పార్టీ నియోజకవర్గ కేంద్రాలలో ర్యాలీ సభలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా సింగనమల మండల కేంద్రంలో మాజీ మంత్రి శైలజానాథ్ వెన్నుపోటు దినము అంటూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీని విమర్శించడం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ సింగనమల నియోజకవర్గ నాయకులు సింగనమల మండల కేంద్రంలోని ఆత్మా రామ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శైలజ నాథ్‌పై తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ అయ్యా శైలజానాథ్ వెన్నుపోటు అంటున్నావ్ 2019 నుంచి 2024 లో నీవు కాంగ్రెస్ పార్టీలో ఉన్నావ్ అప్పుడు ఏ అభివృద్ధి జరగలేదు, ప్రతిపక్ష నాయకుడుగా ఉంటూ ఏ రోజైనా జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేసావా కాంగ్రెస్కు వెన్నుపోటు పొడిచింది నువ్వు అభివృద్ధి అంటున్నావ్ రాష్ట్రవ్యాప్తంగా గత వైసిపి ప్రభుత్వం లో ఎక్కడైనా ఒక సీసీ రోడ్డు వేసిన పాపాన ఉందా ఇప్పుడు గ్రామాలలోకి వెళ్లి చూడు ఏ గ్రామంలోనైనా సిసి రోడ్లు గోకులం షెడ్లు గ్రామం లోకి వెళ్లిన వెంటనే అవి నీకు కనిపిస్తాయి ఒక్కసారి గ్రామాలలో తిరుగయ్యా శైలజనాథ్. సింగనమల నియోజకవర్గం శాసన సభ్యురాలు బండారు శ్రావణ శ్రీ ఆధ్వర్యంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తున్నారు గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధి ఎక్కడ చేశారో మా కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి ఎంత చేసామో బహిరంగ సభకు మీరు వస్తారా డేటు మీరు చెప్తారా మేము చెప్పాలా ఇదే రామస్వామి దేవాలయం దగ్గర అపద్దాలు చెప్పారే ఇదే రామస్వామి దేవాలయం దగ్గరికి బహిరంగ సభకు వస్తావా మా ఎమ్మెల్యే అవసరం లేదు, మేమే నియోజకవర్గ నాయకులు అభివృద్ధి పనులు చేసిన కార్యక్రమాలు నీకు చూపిస్తాం ఎప్పుడో టైం, డేట్ చెప్పు అని తెలుగుదేశం నాయకులు మాజీ మంత్రి శైలజనాథ్ కు సవాల్ విసిరారు. లేనిపోని ఆరోపణలు చేస్తే నీ వైసిపి కార్యకర్తలు వాటిని అంగీకరిస్తారేమో గానీ తెలుగు దేశం పార్టీ నాయకులు కూటమి ప్రభుత్వం వాటిని అంగీకరించదు. వెన్నుపోటు, వెన్నుపోటు అంటున్నావు మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి సొంత తల్లికి, సొంత చెల్లికి వెన్నుపోటు పొడిచి ఇంటి నుంచి గెంటేశారు అది అడుగు మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డిని అని సవాలు విసిరారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్లు గోరంట్ల మారుతీ నాయుడు లక్ష్మీనారాయణ, తలారి కుల్లాయప్ప, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి, నాయి బ్రాహ్మణ డైరెక్టర్ ఆది నారా యణ, సింగల్ విండో చైర్మన్లు కేసన్న, మహేష్ నాయు డు, అనిల్ యాదవ్, ఆదినారాయణ, సింగనమల ఆయ కట్టు చైర్మన్ సత్యనారాయణ, సి వెంకటేష్, కొయ్య గూర పెద్దన్న వీరాంజనేయులు, సురేష్, తదితరులు పాల్గొన్నారు



## పోలీస్ అవుట్ పోస్టును తనిఖీ చేసిన టూటౌన్ సీఐ పుల్లయ్య

**- ఎస్సై సాకే త్రిలోకనాథ్‌తో కలిసి నిశితంగా పరిశీలన**




**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఈరోజు అనంతపురం టూటౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య జిల్లా సర్వజన ఆసుపత్రిలోని పోలీస్ అవుట్ పోస్టును అకస్మికం గా తనిఖీ చేశారు.? ఈ తనిఖీలో భాగంగా ఆసుపత్రి పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను, అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది పనితీరును ఆయన అవుట్ పోస్ట్ ఎస్సై సాకే త్రిలోకనాథ్ తో కలిసి నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువుల రక్షణ దృష్ట్యా అవుట్ పోస్ట్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని సి.ఐ ఆదేశించారు. విధుల్లో ఉండే డాక్టర్లు, నర్సులు మరియు ఇతర వైద్య సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి భద్రత కల్పించాలని స్పష్టం చేశారు.

**అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ...**

ఆసుపత్రి ఆవరణలో అనవసరంగా తిరిగే వారిని, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారించాలని సిబ్బందికి సూచించారు.? ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంటే పోలీస్ సిబ్బంది తక్షణమే స్పందించి పరిస్థితిని అదుపు లోకి తేవాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు, వైద్య సిబ్బందికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే జిల్లా పోలీసుల ముఖ్య ఉద్దేశమని... ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు, నేరాలకు తావు లేకుండా నిరంతర నిఘా వేయాలన్నారు.

## సీనియర్ తెలుగుదేశం కార్యకర్త సయ్యద్ సైదా మృతి

**- సయ్యద్ సైదా మరణం పార్టీకి తీరని లోటు తెలుగుదేశం పార్టీ నాయకులు**



**శింగనమల– సూర్య వాస్తవం :** శింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆదేశానుసారం శింగనమల మండల కేంద్రానికి చెందిన సయ్యద్ సైదా సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఆకస్మిక మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని శింగనమల మండల పార్టీ కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మృతుని భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల చేసి నివాళులర్పించడం జరిగింది. గోరంట్ల మారుతి నాయుడు, దేగల కృష్ణమూర్తి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పార్టీకి అయిన చేసిన సేవలు మరువ లేనివని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, మాజీ వైస్ ఎంపీపీ సి.వెంకటేష్, కోయగూర పెద్దన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరాంజనేయులు, స్కూల్ కమిటీ చైర్మన్ సురేష్, ముంత వెంకటేష్, జడేజా, దుబ్బ బాషా, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# మోడీది వడ్డింపుల ప్రభుత్వం..

# చంద్రబాబుది వాయింపుల ప్రభుత్వం

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె – సూర్య వాస్తవం:** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం “వడ్డింపుల ప్రభుత్వం”, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం “వాయింపుల ప్రభుత్వం”గా మారిందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మంద్రగబ్బ పాత్రను, రాష్ట్ర ప్రభుత్వం తేలుకొండి పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నాయని ఎద్దేవా చేశారు. శనివారం వేంపల్లిలో నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వరుసగా పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచుతూ సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతోందన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గిన పరిస్థితుల్లోనూ దేశీయంగా ధరలు అధికంగా ఉండటం సమంజసం కాదని ప్రశ్నించారు. ఇప్పటికే పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదల వల్ల ప్రజల జీవన వ్యయం భారీగా పెరిగిందని పేర్కొన్నారు. గతంలో అధిక అంతర్జాతీయ చమురు ధరలున్నప్పటికీ తక్కువ ధరలకు ఇంధనం అందించారని గుర్తుచేశారు. **రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు**

ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోలు, డీజిల్ ధరలు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయని తులసి రెడ్డి అన్నారు. దీనికి ప్రధాన కారణాలు వ్యాట్, అదనపు వ్యాట్, రోడ్ డెవలప్‌మెంట్ సెస్ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన అదనపు పన్నులను ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని ఆరోపించారు.

**కాంగ్రెస్ పార్టీ డిమాండ్లు:**

1. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, కమర్షియల్ గ్యాస్, సిఎన్‌జీ ధరలను వెంటనే తగ్గించాలి.
2. రాష్ట్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్‌పై వ్యాట్ శాతాన్ని తగ్గించాలి.
3. అదనపు వ్యాట్‌ను ఉపసంహరించుకోవాలి.
4. రోడ్ డెవలప్‌మెంట్ సెస్‌ను రద్దు చేయాలి.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, ధ్రువ కుమార్ రెడ్డి, బీగాల రామకృష్ణ, రామాంజనేయరెడ్డి, చాగలేటి వెంకటేశు, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్, వేమా రాజా, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

### -డిసిసి అధికార ప్రతినిధి ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్



**రాయచోటి–సూర్య వాస్తవం:** భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా జరగాలని అన్నమయ్య డిసిసి అధికార ప్రతినిధి ఆడిటర్ మన్సూర్ అలీఖాన్ అన్నారు. శనివారం సూర్య వాస్తవం విలేకరితో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు. మరణించిన లేదా అర్హత లేని వారి పేర్లను జాబితా నుంచి పారదర్శకం గా తొలగించిన ఎవరికి ఎటువంటి అభ్యంతరం ఉండదని, ఓటు హక్కు ఉన్న వ్యక్తి పేరు ఓటర్ లిస్టులో పేరు లేకపోతే తీవ్ర మనస్థాపానికిగురవుతారనిఈప్రక్రియను నిష్పక్షపాతంగ పూర్తి చేయాలని ఆయన ఎన్నికల అధికారు లకువిజ్ఞప్తిచేశారు.గ్రామ,వార్డు స్థాయి బూత్ లెవల్ అధికారులు బిఎల్ఓలు ఇంటింటికీ తిరిగి సేకరించే వివరాలు, ముసాయిదా ఓటరు జాబితాతో సరిపోవా లని కోరారు. రాజకీయ పార్టీల అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు బి ఎల్ ఏ లు ఈ ప్రక్రియలో పాలుపంచుకునేలా చూడాలి. ఏవైనా అభ్యంతరాలు ఉంటే వారికి స్పష్టమైన అవకాశం ఇవ్వాలి.ఫ్యామిలీ మ్యాపింగ్, కుటుంబ సభ్యుల వివరాలు: ఓటర్ల ధృవీకరణలో భాగంగా కుటుంబ లింకేజీలనుపక్కాగా పరిశీలించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలకు అవసరమైన పత్రాల సమర్పణపై అధికారుల ద్వారా అవగాహన కల్పించాలి. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ సజావుగా, నిష్పక్షపాతంగా సాగేందుకు జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# కొనసాగుచున్న యోగా ట్రైనింగ్



**గుత్తి- సూర్య వాస్తవం :** గుత్తిలో కొనసాగుచున్న యోగా ట్రై నింగ్ కార్యక్రమాలు.ఈనెల 20న గు త్తి కోటలో చేపట్టిన యోగ కార్యక్ర మం విజయవంతం చేయాలని జి ల్లా కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా గుత్తి మున్సిపల్ కమీషనర్, వివిధ స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమలను ఈ నెల 7 వ తారీకు నుండి కం టిన్యూగా యోగ ట్రైనింగ్ క్లాసులు చేపట్టారు. ఈ సందర్బంగా ఈ రోజు అనగా శనివారం గుత్తి రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న ఎవిఆర్ స్కూల్ ప్రక్క న ఉన్న ఐటీసీ ప్రాంగణంలోని వైబ్స్ డాన్స్ అకాడమీ నందు యోగ కా ర్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కమీషనర్ జబ్బార్ మియా,మేనేజర్ రాంబాబు,గుత్తి కో ట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజ యభాస్కర్,ప్రముఖ న్యాయవాది వాసా గంగాధర్ కుమార్,యోగ మా స్టర్లు కృష్ణయ్య,రామకృష్ణలు హాజ రయ్యారు.ఈ సందర్బంగా యోగ గురువులు ప్రోటో కాల్ ఉన్న యోగ సానాలు వేసారు.ఈ సందర్బంగా వ క్తలు మాట్లాడుతూ ప్రతినిత్యం పని వత్తిడిలో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఒక గంట యోగ చేస్తే చురుకు గా ఉంటూ జీవితాన్ని ఆరోగ్యవం తంగా తీర్చిదిద్దు కోవొచ్చన్నారు.ఈ కార్యక్రమంలో వైబ్స్ డాన్స్ అకాడ మీ అధినేత రాజేష్,ఇంస్టాగ్రామ్ బ్లా గర్ ప్రియాంక,గుత్తి కోట గైడ్ రమేష్, సమితి సహాయ కార్యదర్శి వీరేష్, సోషల్ మీడియా కన్వీనర్ శివ,సా మాజిక కార్యకర్త ఆటో నజీర్,మున్సిపల్ సిబ్బంది,సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన చెన్నూరు ఇస్మాయిల్



**కదిరి –సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా మరియు శ్రీత సత్య సాయి జిల్లా ల తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్, ఇన్చార్జ్ రెడ్డప్ప శ్రీనివాస రెడ్డిని కదిరి తాజా మాజీ కౌన్సిలర్, మూడుసార్లు వరుస విజయా లతో రాణిస్తున్న చెన్నూర్ ఇస్మాయిల్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా కదిరి రాజకీయాలపై విశ్లేషణ చేశారు, రానున్న సంస్థాగత ఎన్నికలలో విజయపతాకం ఎగురవేసే విధంగా వ్యూహాల గురించి చర్చించారు, కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లే విధంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో కడప జిల్లా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

# రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ పివి యన్ రాజు పై విచారణ





**కడప /అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం:** కడప జిల్లా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్నెంట్ నాగేశ్వరరావు విధులకు సక్రమంగా హాజరు కావట్లేదు అనే ఆరోపణలతో శుక్రవారం డి సి హెచ్ ఎస్ ఆదేశాల మేరకు అధికారులు విచారణ చేపట్టారు. తనకి నిమిత్తం నివేదికలను అధికారులకు సమర్పిస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

### - సి.ఐ ప్రసాదరావు



**పులివెందుల – సూర్య వాస్తవం:** జిల్లా యస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలపై, పులివెందుల, డి.యస్.పి మురళీ సూచనలు మేరకు, శనివారం ఉదయం పులివెందులటౌన్ లోని, పూల అంగిల్ల సర్కిల్ నుండి పాత ఆర్టీసీ సర్కిల్ వరకు తన సిబ్బందితో కలసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన ట్రాఫిక్ సి.ఐ, జి.ప్రసాదరావు. ట్రాఫిక్ నియంత్రణలో భాగముగా, పూల అంగళ్ళ సర్కిల్ నుండి పాత ఆర్.టి.సి సర్కిల్ వరకు రోడ్డుకు అడ్డముగా ఉంచిన వాహనాలను మరియు ఫుట్ పాత్ షాపులను తొలగిస్తూ, తన సిబ్బందితోటి స్వయముగా ఫుట్ పెట్రోల్ నిర్వహించిన ట్రాఫిక్ సి.ఐ ప్రసాద రావు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ... రోడ్డుకు అడ్డముగా మరియు కిరాణా షాపులకు ఎదురుగా ఎక్కడ పడితే అక్కడ వాహనాలు ఆపి, పాదాచారులకు, వాహనచోదకులకు ఆటంకం కలిగిస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ప్రతి వాహన చోదకుడు తమ వాహనాలను ఒక క్రమపద్ధతిలో పార్కింగ్ చేసుకొని ట్రాఫిక్ నియంత్రణకు సహ కరించాలని కోరారు.అదేవిధముగా ఫుట్ పాత్ లపైన నిర్వహించే చిన్న వ్యాపారస్తులు తమ తోపుడు బండ్లను లేదా పండ్లగంపలను ట్రాఫిక్ నకు అంతరాయము కలగకుండా రోడ్డుప్రక్కన ఉంచుకోవలేనని హెచ్చరించారు. అదేవిధంగా కొంతమంది షాపుల యజమానులు తమషాపుకు చెందిన వస్తువులను రోడ్డుమీద ఉంచుతూ ట్రాఫిక్ నకు అంతరాయము కలిగిస్తున్నారని, వెంటనే వాటిని తీసివేయాలని హెచ్చరించారు. ఇందులకు తప్పినయెడల చట్టపరముగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# మంత్రి కొలుసు పార్థసారధికి ఘన స్వాగతం





**ప్రొద్దుటూరు– సూర్య వాస్తవం:** ఒక్కరోజు జిల్లా పర్యటనలో భాగంగా.. శనివారం ఉదయం ప్రొద్దుటూరు ఆర్‌డబి అతిథి గృహం చేరుకున్న రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారధికి.. పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. మంత్రికి స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర షేక్ కార్పోరేషన్ ఛైర్మన్ ముక్తియార్, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ నల్లపోతుల నాగరాజు, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జకీర్ హుసేన్, స్థానిక నాయకులు రాఘవరెడ్డి, కొండారెడ్డి, శివ చంద్రరెడ్డి, కుతుబద్దీన్, జమ్మలమడుగు ఆర్డీవో శిరీష, ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర, జిల్లా హౌసింగ్ పీడి రాజారత్నం, సమాచార శాఖ అధికారులు, హౌసింగ్, రెవెన్యూ, మున్సిపల్ సంబందిత శాఖల అధికారులు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తాం..!

### - మంత్రి కొలుసు పార్థసారథి- హౌసింగ్ పథకంలో అక్రమాలపై విచారణ
### - ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డితో కలిసి..
### బొల్లవరం హౌసింగ్ లేఅవుట్ పరిశీలన, లబ్దిదారులతో ముఖాముఖి





**ప్రొద్దుటూరు– సూర్య వాస్తవం :** పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వ హయాంలో హౌసింగ్ పథకం అమలులో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి అర్హులందరికీ న్యాయం చేస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. గురువారం ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని బొల్లవరం హౌసింగ్ లేఅవుట్‌ను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో కలిసి సందర్శించిన మంత్రి అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... “పేదలకు సొంత ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదు.. వారి జీవితానికి భద్రత, గౌరవం అన్నారు. ప్రొద్దుటూరులో ఒక్క అర్హుడూ ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే మా సంకల్పం” అన్నారు. గతంలో హౌసింగ్ పథకం అమలులో అనేక అవకతవకలు జరిగాయని, లబ్ధిదారుల ఎంపిక, ప్లాట్ల కేటాయింపు, గృహ నిర్మాణాల నిర్వహణలో అక్రమాలు చోటుచేసుకున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. ముఖ్యంగా మెప్మా మహిళా సంఘాలకు సంబంధించిన నిధుల వినియోగంలో సుమారు రూ.48 కోట్ల మేర గోల్‌మాల్ జరిగినట్లు ఫిర్యాదులు అందాయని, వాటిపై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పేదల కోసం కేటాయించిన నిధులను దుర్వినియోగం చేసిన వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. “పేదల కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి సరైన లబ్ధిదారునికే చేరాలన్నారు.

# శ్రీకృష్ణ ఆలయాన్ని సందర్శించిన మంత్రి కొలుసు పార్థసారది

**కడప – సూర్య వాస్తవం:** ఒక్కరోజు జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ప్రొద్దుటూరు పట్టణంలో ముందుగా శ్రీకృష్ణ ఆలయాన్ని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో కలిసి సందర్శించిన మంత్రి కొలుసు పార్థసారథికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజార్చనలు, తీర్థప్రసాదాలు సమర్పించిన ఆలయ అర్చకులు. అనంతరం ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని బొల్లవరం హౌసింగ్ లే అవుట్లను పరిశీలించి.. ఇళ్ల నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్షించి.. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న మంత్రి కొలుసు పార్థసారథి. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర షేక్ కార్పోఆరేషన్ ఛైర్మన్ ముక్తియార్, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ నల్లపోతుల నాగరాజు, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జకీర్ హుసేన్, స్థానిక నాయకులు రాఘవరెడ్డి, కొండారెడ్డి, శివ చంద్రరెడ్డి, కుతుబద్దీన్, జమ్మలమడుగు ఆర్డీవో శిరీష, తదితరులు పాల్గొన్నారు.



## హౌసింగ్ అక్రమాలపై ఉక్కుపాదం..!!

**- హౌసింగ్ శాఖ సమీక్ష సమావేశంలో అధికారులకు మంత్రి పార్థసారథి సీరియస్ వార్నింగ్..!**

**- సెప్టెంబర్ నాటికి పెండింగ్ ఇళ్లు పూర్తి చేయాలి- స్వాహా చేసిన నిధుల రికవరీకి చర్యలు..**



**ప్రొద్దుటూరు– సూర్య వాస్తవం :** గతంలో హౌసింగ్ శాఖలో జరిగిన అవకతవకలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది పేద లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. శనివారం మధ్యాహ్నం ప్రొద్దుటూరు ఆర్‌డబి అతిథి గృహంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి.. స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డితో కలిసి జిల్లా హౌసింగ్, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో.. హౌసింగ్ లేఅవుట్లలో గృహ నిర్మాణాల పురోగతి, పెండింగ్ పనులు, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా సమీక్షించిన మంత్రి, గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని స్పష్టం చేశారు. "గత ప్రభుత్వ హయాంలో కొంతమంది అధికారులు, సిబ్బంది చేసిన నిర్వాకం వల్ల పేదలు నష్టపోయారని.. పేదల కోసం కేటాయించిన నిధులు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలు వస్తున్నాయి. జరిగిన ప్రతి అక్రమంపై విచారణ జరిపి స్వాహా చేసిన కోట్ల రూపాయలను తిరిగి రికవరీ చేయాలని మంత్రి ఆదేశించారు. మెప్మా మహిళా సంఘాలు, హౌసింగ్ నిర్మాణాలకు సంబంధించిన నిధుల వినియోగంపై వచ్చిన ఫిర్యాదులను ప్రస్తావిస్తూ, ప్రజాధనం దుర్వినియోగం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమన్నారు. బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆర్‌జీయూకేటీ-ఏపీ ప్రొవిజనల్ ఎంపిక జాబితా విడుదల

**- 4,040 మందికి అవకాశం**

**- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఘన విజయం.**

**- ప్రొఫెసర్ ఎస్. అమరేంద్ర కుమార్.**



**వేంపల్లె - సూర్య వాస్తవం :** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ–ఏపీ) పరిధిలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బి.టెక్ ప్రవేశాల ప్రొవిజనల్ ఎంపిక జాబితాను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారని అన్నారు. ఈ ఏడాది ప్రవేశాల కోసం మొత్తం 44,104 దరఖాస్తులు అందగా, వాటిలో ప్రభుత్వ పాఠశాలల నుంచి 25,406, ప్రైవేట్ పాఠశాలల నుంచి 17,798, ఇతర రాష్ట్రాల నుంచి 900 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 4,040 సీట్లకు (3,640 సాధారణ, 400 ఈడబ్ల్యూఎస్) ప్రొవిజనల్ ఎంపిక చేపట్టారు. ఎంపికైన వారిలో 3,907 మంది (96.7 శాతం) ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉండటం విశేషం. ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 133 మంది (3.3 శాతం) మాత్రమే ఎంపికయ్యారు. ఈ సారి బాలికలు స్పష్టమైన ఆధిక్యత కనబరిచారు. ఎంపికైన అభ్యర్థుల్లో 2,855 మంది (70.66 శాతం) బాలికలు కాగా, 1,185 మంది (29.33 శాతం) బాలురు ఉన్నారు. బాపట్ల జిల్లా కొల్లూరు జెడ్‌పీ గర్ల్స్ హైస్కూల్‌కు చెందిన బవిరెడ్డి.దివ్య తేజ శ్రీ 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి టాపర్‌గా నిలిచింది. ప్రత్యేక కేటగిరీలైన ఎన్సిసి, సి ఏ పి, పీహెచ్ , స్పోర్ట్స్ ఫలితాలను ప్రత్యేకంగా ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకారం జూన్ 19 నుంచి వివిధ క్యాంపస్‌లలో సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహించనుండగా, జూలై 1, 2026 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. అసలు ధ్రువపత్రాల పరిశీలన పూర్తైన తరువాత మాత్రమే ప్రవేశం ఖరారవుతుందని అధికారులు స్పష్టం చేశారు.

## శ్రీ దుర్గమ్మ దేవస్థానంలో ఘనంగా ముగిసిన భాగవత సప్తాహం



**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లె పట్టణంలోని శ్రీ దుర్గమ్మ దేవస్థానంలో ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుంచి నిర్వహించిన భాగవత సప్తాహం శనివారంతో ఘనంగా ముగిసినట్లు పులివెందుల భాగవత భక్త సమాజం అధ్యక్షులు చిన్న శివారెడ్డి తెలిపారు. ఈ నెల 7వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించిన భాగవత సప్తాహం, భగవద్గీత పారాయణ కార్య క్రమాలు భక్తిశ్రద్ధలతో విజయవంతంగా కొనసాగాయని తెలిపారు. ఈ సందర్భంగా పులివెందుల భాగవత భక్త సమాజం అధ్యక్షులు చిన్న శివారెడ్డి, ఉపాధ్యక్షులు పాపిరెడ్డి మాట్లాడుతూ శనివారం శ్రీ దుర్గమ్మ ఆలయంలో భాగవత సప్తాహం ముగింపు సందర్భంగా మంత్రపుష్పం, కలశ పూజ అనంతరం కలశ ప్రదక్షిణ కార్యక్రమాన్ని భక్తిపూర్వకంగా నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం భాగవత భక్త సమాజం సభ్యులను వ్యవస్థాపకులు రవికుమార్ రెడ్డి, ఆయన కుమారుడు ప్రీతం కుమార్ రెడ్డి, కోడలు వైష్ణవి ఘనంగా సన్మానించారు. భక్తుల కోసం ఏడు రోజుల పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు రవికుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు, భాగవత భక్త సమాజం సభ్యులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**- అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం**

**- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--2026పై బీఎల్‌ఏలు,**

**- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో తహసీల్దార్ విజయ్‌కుమారి**



**చెన్నూరు - సూర్య వాస్తవం :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--2026 (ఎస్‌ఐఆర్) కార్యక్రమాన్ని పూర్తిస్థాయి పారదర్శకతతో, నిష్పాక్షికంగా నిర్వహించి అర్హులైన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ప్రధాన లక్ష్యమని మండల తహసీల్దార్ విజయ్‌కుమారి తెలిపారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ అసిస్టెంట్లు (బీఎల్‌ఏలు), వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని సూచించారు. ఎవరి ఓటును అన్యాయంగా తొలగించే పరిస్థితి ఉండదని, తమ ఓటు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారిపోయిందనే భయాందోళన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా బీఎల్‌ఏలకు అందించి నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నెల 15వ తేదీ నుంచి ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభం కానుందని, ఈ సర్వేలో బీఎల్‌ఏలు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. మరణించిన వారి పేర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డబుల్ ఓట్లను మాత్రమే తొలగిస్తామని తెలిపారు. అర్హులైన ఓటర్ల పేర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించబోమని ఆమె స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి దశను కచ్చితంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలు, బీఎల్‌ఏలు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వీఆర్వో వెంకటశివ, కంప్యూటర్ ఆపరేటర్ శివప్రసాద్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బూత్ లెవెల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## మహిళలు, చిన్నారుల భద్రతపై సమగ్ర అవగాహన

**- మహిళా సంరక్షణ చట్టాలపై స్పష్టమైన అవగాహన... చైతన్యం**

**- స్త్రీరక్ష పోర్టల్, శక్తి టీమ్, అత్యవసర సేవల వినియోగంపై మార్గనిర్దేశం**

**- క్రైం అగనెస్ట్ ఉమెన్ నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలపై సూచనలు**



**రాయదుర్గం– సూర్య వాస్తవం :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు... మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం కణేకల్ మండలం జక్కులవడికి గ్రామంలో ముందుగా గ్రామం మొత్తం ఫుట్ పెట్రోలింగ్ చేసి గ్రామం మొత్తం కలియ తిరిగి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని పోలీస్ శాఖ అందించిన సూచనలను ఆసక్తిగా స్వీకరించారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ముఖ్యంగా గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, బాల్య వివాహాల వంటి అంశాలపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. అలాగే... క్షేత్రస్థాయిలో మహిళల సమస్యల పరిష్కారం కోసం రూపొందించి అమలు చేస్తున్న స్త్రీరక్ష పోర్టల్ సేవలు... శక్తి యాప్ ఉ టీమ్ సేవలు మరియు మహిళల కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లు, పోలీస్ స్టేషన్‌లో అందించే సేవల గురించి తెలియజేశారు. మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టం వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందని భరోసానిచ్చారు. కుటుంబ మరియు సామాజిక స్థాయిలో మహిళల భద్రతకు అందరూ బాధ్యత వహించాలని సూచించారు. అదేవిధంగా... గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడం పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని, సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా పోలీస్ శాఖ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు వెంటనే పరిధిలోని పోలీస్ స్టేషన్ కి లేదా డయల్ 100/112 కి సమాచారం అందించాలని, తక్షణ సహాయం చేయడానికి పోలీస్ శాఖ ముందుంటుందని విజ్ఞప్తి చేశారు. జరుగబోయే మొహర్రం పండుగను గ్రామస్తులు అందరూ కుల మతాలకు అతీతంగా ఐక్యమతంగా జరుపుకోవాలని సూచించడం జరిగింది. గ్రామములో శాంతియుత వాతావరణం దెబ్బ తీయాలని ఎవరైనా ప్రయత్నాలు చేస్తే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించడం జరిగింది. కార్యక్రమములో రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ మరియు కణేకల్ ఎస్.ఐ నాగమధు వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## చెన్నకేశవ కుటుంబాన్ని ఆదుకోవాలి


**- సిపిఎం డిమాండ్**



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో నివాసము అంటూ చేపల వేట జీవన ఆధారంగా బ్రతికే కందుకూరి పెద్ద చెన్నకేశవ శుక్రవారం నాడు చేపల వేటకు వెళ్లిన నేపథ్యంలో మరణించడం జరి గిందని అతని కుటుంబాన్ని మత్స్యకారుల సంఘం సొసైటీ ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి శివకుమార్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. శనివారం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్‌తో కలిసి మాట్లాడుతూ....చెన్నకేశవ ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని అందులో రెండో పాపకు హార్టులో హోల్ ఉందని అదేవిధంగా ఆయన భార్యకు క్యాన్సర్ ఉందని వీరందరు కూడా చెన్నకేశవ చేపల వేటకు వెళ్లడం ద్వారా వచ్చే ఆదాయంతోనే జీవనం గడుపుతున్నారని కుటుంబ యజమాని అకస్మాత్తుగా మరణించడంతో ఆ కుటుంబం దిక్కులేనిది అయిందని కుటుంబంలో ఇద్దరు అనారోగ్యంతో ఉండడంతో వారి ఆర్థిక పరిస్థితి, ఇబ్బందికరంగా తయారైందని కావున మత్స్య కార్మికుల సంఘం సొసైటీ ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకొని వారి అనారోగ్యానికి మెరుగైన చికిత్స అందించాలని వారి కుటుంబ పోషణకు 25లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందివాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సన గోవింద్, రెబ్బ నరసింహులు, నాయకులు ఎద్దు రాహుల్, అరవింద్, రాజశేఖర్, దేవలు పాల్గొన్నారు.

## మంగతాయి పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**- రూ.2.92 లక్షల నగదు స్వాధీనం, 9 మంది అరెస్టు**




**చెన్నూరు–సూర్య వాస్తవం:** చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న మంగతాయి (లోపల--బయట) పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్, ప్రత్యేక పార్టీ బృందాలు మరియు చెన్నూరు పోలీసులు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు చెన్నూరు ఇన్‌చార్జ్ సీఐ మోహన్ ఆధ్వర్యంలో శనివారం కేసీ కెనాల్ సమీపంలోని కంపచెట్ల వద్ద ఉన్న పబ్లిక్ ప్రదేశంలో పేకాట ఆడుతున్న వారిపై దాడి చేపట్టారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 2,92,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జిల్లా వ్యాప్తంగా చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం దాడులు నిర్వహిస్తున్నాయని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# కలెక్షన్లలో దూసుకెళ్తున్న పెద్ది

**- ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కించిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందుతూ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు రామ్ చరణ్ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచే దిశగా అడుగులు వేస్తోంది.ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా సంచలన వసూళ్లు నమోదు చేసిన 'పెద్ది' తాజాగా మరో కీలక మైలురాయిని అందుకుంది. సినిమా విడుదలై తొమ్మిది రోజులు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా కలెక్షన్ల వివరాలను ప్రకటించింది. మేకర్స్ వెల్లడించిన సమాచారం ప్రకారం, 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా తొలి తొమ్మిది రోజుల్లో ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ భారీ వసూళ్లతో రామ్ చరణ్ కెరీర్‌లో 'పెద్ది' రెండో అతిపెద్ద గ్రాసర్‌గా నిలిచింది. ముఖ్యంగా సోలో హీరోగా చరణ్ నటించిన చిత్రాల్లో అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా ఇది రికార్డు సృష్టించింది.




గ్రామీణ నేపథ్యం, క్రీడా అంశాలు, భావోద్వేగాలతో కూడిన కథ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది.ప్రస్తుతం వీకెండ్ బుకింగ్స్ కూడా ఆశాజనకంగా ఉన్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'పెద్ది' త్వరలోనే రూ.400 కోట్ల గ్రాస్ క్లబ్‌లోకి చేరడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వీకెండ్ ముగిసే నాటికి ఈ చిత్రం 400 కోట్ల మార్కును అందుకుంటుందా లేదా అనే అంశంపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ప్రస్తుతం మార్కెట్‌లో పెద్ద సినిమాల పోటీ లేకపోవడం, కుటుంబ ప్రేక్షకుల మద్దతు కొనసాగుతుండటం 'పెద్ది'కి అదనపు బలంగా మారింది.ఈ చిత్రంలో రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులతో పాటు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభిస్తున్నాయి. పాత్రలో ఆయన చూపించిన భావోద్వేగాలు, క్రీడాకారుడిగా చేసిన పరివర్తన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా కథను తెరకెక్కించిన తీరు కూడా ప్రత్యేక ప్రశంసలు అందుకుంటోంది.

## హాలీవుడ్‌లో మైఖేల్ మూవీ చరిత్ర

**- సుమారు రూ. 8,673 కోట్ల భారీ వసూళ్లు**




పాప్ సింగర్ మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన బయోపిక్ 'మైఖేల్' ప్రపంచవ్యాప్తంగా సరికొత్త రికార్డులు సృష్టించింది. ఇప్పటివరకు మ్యూజిక్ బయోపిక్ చిత్రాలలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా ఉన్న 'బోహేమియన్ రాప్సోడి' రికార్డును ఈ చిత్రం తాజాగా దాటేసింది. హాలీవుడ్ మీడియా కథనాల ప్రకారం, 'మైఖేల్' సినిమా ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 911.9 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,673 కోట్లు) భారీ వసూళ్లను రాబట్టింది. దీంతో గతంలో 910.9 మిలియన్ డాలర్ల లైఫ్‌టైమ్ కలెక్షన్లతో అగ్రస్థానంలో ఉన్న 'బోహేమియన్ రాప్సోడి'ని ఇది వెనక్కి నెట్టి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మరోవైపు 2022లో వచ్చిన ఎల్విస్ ప్రెస్లీ బయోపిక్ 'ఎల్విస్' రికార్డులను కూడా ఈ చిత్రం బద్దలు కొట్టింది. ఈ సినిమాకు ఆంటోయిన్ ఫుక్వా దర్శకత్వం వహించగా.. జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్‌లో నటించాడు. ఈ చిత్రం ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో రెంటల్ విధానంలో స్ట్రీమింగ్ అవుతుంది.

# ఓటిటిలోకి వచ్చిన దృశ్యం-3

మలయాళ చిత్ర పరిశ్రమలో సూపర్ స్టార్ మోహన్ లాల్, సంచలన దర్శకుడు జీతూ జోసెఫ్ కాంబినేషన్‌లో వచ్చిన 'దృశ్యం' సిరీస్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటికే వచ్చిన రెండు భాగాలు దేశవ్యాప్తంగా సంచలన విజయం సాధించగా.. ఇటీవల విడుదలైన మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ 'దృశ్యం 3' కూడా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టింది. అయితే థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్, విడుదలైన నెలలోపే ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో భారీ ధరకు కైవసం చేసుకుంది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం జూన్ 18 నుంచి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. అయితే మలయాళంలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం, తెలుగు బాక్సాఫీస్ వద్ద మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ప్రస్తుతానికి ఈ సినిమా కేవలం మలయాళం భాషలోనే స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. తెలుగుతో పాటు ఇతర దక్షిణాది భాషల డబ్బింగ్ వెర్షన్ల విడుదలపై ఓటీటీ సంస్థ నుంచి ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.






# వైభవ్ సూర్యవంశీ అద్భుత బాలుడు

**- భారత క్రికెట్‌కు లభించిన ఒక నిధి - సీనియర్ల కన్నా అద్భుతంగా బ్యాటింగ్**

**- వైభవ్ సూర్యవంశీది ప్రత్యేకమైన కేటగిరీ - దక్షిణాఫ్రికా పేసర్ డేల్ స్టెయిన్ ప్రశంసా**

పీఎల్ 2026లో వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అందరినీ తనవైపు తిప్పుకున్నాడు. ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు. అత్యధిక సిక్సర్లు కూడా బాదాడు. త్వరలోనే టీమిండియా తరపున అరంగేట్రం కూడా చేయనున్నాడు. ప్రస్తుతం అతడి పేరు దేశంలో మార్మోగుతుంది.ఈ క్రమంలో దక్షిణాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ వైభవ్ సూర్యవంశీపై సంచలన కామెంట్స్ చేశాడు. సూర్యవంశీ కెరీర్ ముగిసే సమయానికి ఆ ఇద్దరి రికార్డులను బద్దలు కొడతాడంటూ కామెంట్స్ చేశాడు. దక్షిణాఫ్రికా టీ20 లీగ్ ( సీజన్ 5 ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్టెయిన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దక్షిణాఫ్రికాలో వైభవ్ సూర్యవంశీ స్థాయిని అందుకోగల యువ ఆటగాళ్లు ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించగా, స్టెయిన్ చాలా స్పష్టమైన సమాధానం ఇచ్చారు. "వైభవ్ సూర్యవంశీ ఒక ప్రత్యేకమైన కేటగిరీ. ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్న చాలా మంది సీనియర్ ఆటగాళ్ల కంటే అతడు అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు. అతడొక అద్భుత బాలుడు, భారత క్రికెట్‌కు లభించిన ఒక నిధి" అని కొనియాడారు."మనం సచిన్, విరాట్ కోహ్లీ లాంటి గొప్ప ఆటగాళ్ల గురించి మాట్లాడుకుంటాం. కానీ ఈ కుర్రాడు రాబోయే రోజుల్లో ఒక విస్ఫోటనంలా మారబోతున్నాడు. కెరీర్ ముగిసే సమయానికి సచిన్, కోహ్లీ ఇద్దరినీ కలిపినా వారి కంటే పెద్ద స్టార్ అవుతాడు" అని స్టెయిన్ అత్యంత ప్రతిష్టాత్మకమైన అంచనా వేశారు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఈ 15 ఏళ్ల ఎడమచేతి వాటం బ్యాటర్ ఐపీఎల్ 2026 సీజన్‌లో బౌలర్లకు చుక్కలు చూపించాడు. 16 మ్యాచుల్లో ఏకంగా 776 పరుగులు సాధించి ప్రతిష్టాత్మక 'ఆరెంజ్ క్యాప్'కైవసం



చేసుకున్నాడు. ఈ టోర్నీలో 237.30 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడమే కాకుండా, ఏకంగా 72 సిక్సర్లు బాది ఒకే ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన క్రిస్ గేల్ పాత రికార్డును బద్దలు కొట్టాడు. ఈ అసాధారణ ప్రదర్శన కారణంగానే వైభవ్ సూర్యవంశీ త్వరలో జరగబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల కోసం భారత టీ20 జట్టుకు కూడా ఎంపికయ్యాడు. వైభవ్ సూర్యవంశీ ప్రతిభను ఆకాశానికెత్తిన స్టెయిన్, అదే సమయంలో బీసీసీఐని హెచ్చరించాడు. "గొప్ప బాధ్యతలతో పాటు గొప్ప ఫలితాలు వస్తాయి. కానీ ఈ వయసులో అతడిని ఎలా మేనేజ్ చేస్తారు, ఎలా చూసుకుంటారు అనేది చాలా ముఖ్యం. అతడిని సరిగ్గా చూసుకోక పోతే, త్వరగానే ఆ అద్భుతమైన టాలెంట్‌ను భారత్ కోల్పోయే ప్రమాదం ఉంది" అని స్టెయిన్ హెచ్చరించారు. అంతర్జాతీయ క్రికెట్‌లో 699 వికెట్లు పడగొట్టిన స్టెయిన్‌ను 'ఈ కుర్రాడిని ఎలా ఔట్ చేయాలి?' అని అడగ్గా.. "నేను అతడి ఆటను పూర్తిగా విశ్లేషించలేదు. కానీ ఐపీఎల్‌లో కాగిసో రబాడా అతడికి బాగా బౌలింగ్ చేశాడు. వైభవ్ ఇంకా చాలా చిన్నవాడు (15 ఏళ్లు). కాబట్టి బౌలర్లు షార్ట్ పిచ్ బంతులతో అతడి మైండ్‌తో ఆడాలి. క్రికెట్‌లో భయపెట్టే గుణం ముఖ్యం. షార్ట్ బాల్స్ వేసి కాస్త భయం పుట్టిస్తే అతడిని కట్టడి చేయవచ్చు" అని తన వ్యూహాన్ని పంచుకున్నారు.

## సరికొత్త రికార్డు సృష్టించిన రోహిత్ శర్మ



టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ భారత వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత అరుదైన మైలురాయిని అధిగమించి సరికొత్త రికార్డు సృష్టించాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాలలో జరుగుతున్న తొలి వన్డేలో బరిలోకి దిగడం ద్వారా.. భారతదేశం తరఫున అత్యధిక వయసులో వన్డే మ్యాచ్ ఆడిన క్రికెటర్‌గా రోహిత్ నిలిచాడు. ఈ క్రమంలో 39 ఏళ్ల 44 రోజుల వయసున్న రోహిత్.. 1989 నాటి మొహిందర్ అమర్‌నాథ్ (39 ఏళ్ల 36 రోజులు) ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టాడు. టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన రికార్డు సాధించాడు. టీమిండియా తరఫున వన్డే మ్యాచ్ ఆడిన అత్యధిక వయస్కుడిగా రికార్డు క్రియేట్ చేశాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాల వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో బరిలోకి దిగిన రోహిత్ శర్మ.. భారత క్రికెట్ చరిత్రలో అత్యధిక వయసులో వన్డే మ్యాచ్ ఆడిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ క్రమంలోనే మోహిందర్ అమర్‌నాథ్‌ను అధిగమించాడు.గతంలో ఈ రికార్డు టీమిండియా మాజీ ప్లేయర్, 1983 వన్డే ప్రపంచకప్ విజేత జట్టు సభ్యుడు మొహిందర్ అమర్‌నాథ్ పేరిట ఉంది. ఆయన 39 ఏళ్ల 36 రోజుల వయసులో 1989లో తన కెరీర్‌లో చివరి వన్డే మ్యాచ్ ఆడారు. తాజాగా ఈ రికార్డును హిట్‌మ్యాన్ అధిగమించాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాలలో జరుగుతున్న తొలి వన్డేలో రోహిత్.. 39 ఏళ్ల 44 రోజుల వయస్సుతో బరిలోకి దిగాడు. 2007లో టీమిండియా తరఫున తొలి మ్యాచ్ ఆడిన రోహిత్.. 19 ఏళ్లుగా జట్టులో కొనసాగుతున్నాడు. 2007లో రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్ అరంగేట్రం చేశాడు. కెరీర్‌లో తొలి నాలుగైదేళ్లు తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొన్నాడు. టీ20 ప్రపంచకప్ 2007 విన్నింగ్ టీమ్‌లో సభ్యుడిగా ఉన్న అతడు.. ఆ తర్వాత అవకాశాలు కోల్పోయాడు. ముఖ్యంగా వన్డే ప్రపంచకప్ 2011లో జట్టులో చోటు దక్కించుకోలేక నిరాశకు లోనయ్యాడు. ఈ సమయంలో ధోనీ నిర్ణయం రోహిత్ కెరీర్‌ను మలుపుతిప్పింది. అప్పటివరకూ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చే.. హిట్‌మ్యాన్‌ను.. ధోనీ ఓపెనర్‌గా బరిలోకి దించాడు. ఇక అప్పటి నుంచి అతడు వెనక్కి తిరిగి చూసుకోలేదు. కీలక ఆటగాడిగా మారడంతో పాటు.. టీమిండియా మేటి కెప్టెన్‌లలో ఒకడిగా రికార్డు క్రియేట్ చేశాడు.వన్డే ప్రపంచకప్ 2023 భారత్ రన్నరప్‌తో సరిపెట్టుకున్నా రోహిత్ మాత్రం తన నాయకత్వ లక్షణాలతో అదరగొట్టాడు. తన సారథ్యంలో టీమిండియాకు టీ20 ప్రపంచకప్ 2024 టైటిల్ అందించాడు. టీ20, టెస్టులకు గుడ్‌బై చెప్పిన రోహిత్ శర్మ.. ప్రస్తుతం కేవలం వన్డేల్లో మాత్రమే ఆడుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027లో ఆడటమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాడు. వన్డే ప్రపంచకప్ టైటిల్ కల నెరవేరాలంటే రోహిత్ శర్మకు.. వచ్చే 18 నెలలు కీలకం కానుంది.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ

### - అనంతపురం కలెక్టర్ ఆనంద్ కు సీనియర్ క్రైం రిపోర్టర్ సులేమాన్ కృతజ్ఞతలు



**అనంతపురం - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లాలోని అక్రెడిటెడ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలని ఆదేశాలు జారీ చేసిన అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఐ పి ఎస్ కు సీనియర్ క్రైం రిపోర్టర్ ఎం. సులేమాన్ సాహెబ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల కుటుంబాలు ఎదు ర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి వారి పిల్లల విద్యాభారాన్ని తగ్గించే దిశగా కలెక్టర్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులకు ఇది గొప్ప ఊరటనిచ్చే నిర్ణయమని అన్నారు. ప్రత్యేకంగా పేదరిక రేఖకు దిగువన ఉన్న అక్రెడిటెడ్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవడం సామాజిక బాధ్యతను చాటిచెప్పే అంశమని సులేమాన్ అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల సానుకూల దృక్పథంతో స్పందించిన కలెక్టర్ ఓ. ఆనంద్ కు జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల తరఫున ఆయన ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా కలెక్టర్ ఆదేశాలను గౌరవించి అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీలు అందించాలని కోరారు. ఈ నిర్ణయం జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థికంగా, మానసికంగా ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అయన పేర్కొన్నారు.

# విజయ్ కుటుంబంలో అనూహ్య పరిణామం

### - భార్య సంగీతను మళ్లీ కుటుంబంలోకి తీసుకు వచ్చే యత్నం

### - రంగంలోకి దిగిన విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్

**చెన్నై- సూర్య వాస్తవం :** తమిళనాడు సీఎం విజయ్ జోసెఫ్ సంసారం చక్కదిద్దే పనిలో ఆయన తల్లి శోభ రంగంలోకి దిగినట్లు సమాచారం. సిఎం కావడంతో విజయ్ ప్రస్తుతం ప్రజాసేవలో మునిగిపోయారు. పదవి చేపట్టిన దగ్గరనుంచి ఆయన ప్రజలకు మంచి చేయాలని చూస్తున్న వేళ క్షణం తీరికి లేకుండా ఉన్నారు. ఇంకోపక్క ఇండస్ట్రీకి కూడా దగ్గరగానే ఉంటున్నారు. ఇక ఇదంతా పక్కన పెడితే.. విజయ్ వ్యక్తిగత విషయం ఒకటి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గత కొంతకాలంగా విజయ్, ఆయన భార్య సంగీత విడివిడిగా ఉంటున్న విషయం తెల్సిందే. ఎన్నికల సమయంలో విజయ్ భార్య సంగీత.. తన భర్త నటి త్రిషతో రిలేషన్ లో ఉన్నారని, తనను, తన పిల్లలను ఆయన మోసం చేశారని, తనకు విడాకులు ఇప్పించాలాని కోర్టులో కేసు వేశారు. విజయ్ సీఎం అయ్యినప్పుడు కానీ, ప్రమాణ స్వీకారం అప్పుడు కానీ.. సంగీత, పిల్లలు ఆయన పక్కన లేరు. దీంతో వీరిమధ్య దూరం బాగా పెరిగిందని, సంగీత ఇక లండన్ నుంచి రాదనుకున్నారు. త్వరలోనే విజయ్.. త్రిషను పెళ్ళి చేసుకుంటున్నట్లు కూడా వార్తలు వినిపించాయి. ఇక తాజాగా ఇండస్ట్రీ మొత్తానికి షాక్ ఇచ్చినట్లు విజయ్ - సంగీత కలిసిపోయారని సమాచారం. వీరిద్దరి మధ్య ఉన్న మనస్పర్థలను పరిష్కరించి, ఈ జంటను తిరిగి ఒకటి చేయడానికి కుటుంబ సభ్యులు తెరవెనుక గట్టి ప్రయత్నాలే చేసినట్లు తెలుస్తోంది. కొడుకు- కోడలిని కలపడానికి విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్ అత్యంత కీలక పాత్ర పోషించారని తెలుస్తోంది. కొడుకు రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అలాగే కుటుంబ బంధాలను కాపాడుకోవడానికి శోభ స్వయంగా కోడలు సంగీతతో మాట్లాడి, ఇరుపక్షాల మధ్య ఉన్న విభేదాలను పరిష్కారం అయ్యేలా చేసినట్లు సమాచారం. తల్లి చేసిన ఈ గట్టి ప్రయత్నాల వల్లనే విజయ్ - సంగీత మళ్లీ కలిసి ఒకే ఇంట్లో ఉండటానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెన్నై వర్గాల సమాచారం. విజయ్ త్వరలోనే పూర్తిస్థాయి రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్న తరుణంలో.. భార్య సంగీత మళ్లీ ఆయన పక్కన చేరడం పొలిటికల్‌గా కూడా విజయ్‌కు చాలా ప్లస్ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంకోపక్క విజయ్ కొడుకు జేసన్ సంజయ్ కి కూడా ఇప్పుడు తండ్రి సపోర్ట్ చాలా అవసరం. అందుకే సంగీత కూడా భర్తతో ఉండడానికి ఒప్పుకొన్నారని అంటున్నారు. ప్రేమ, పెళ్ళి అంటూ విజయ్ వెనుక తిరిగిన త్రిషకు ఇప్పటివరకు ఒరిగింది ఏం లేదు. అలాంటప్పుడు విజయ్ - సంగీత కలిసిపోతే త్రిష సైలెంట్ గా ఉంటుందా.. అన్న చర్చ కూడా సాగుతోంది.

# రక్షణ రంగంలో డీఆర్డీఓ మరో మైలురాయి

**హైదరాబాద్-సూర్య వాస్తవం :** దేశ రక్షణ రంగంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. శత్రుదేశాల నుంచి ఎదురయ్యే విభిన్న క్షిపణి ముప్పులను సమర్థవంతంగా తిప్పికొట్టేలా సరికొత్త టెక్నాలజీతో రూపొందించిన మల్టీలేయర్ బాలిస్టిక్ మిసైల్ డిఫెన్స్ (దీవీణ) వ్యవస్థను, యాంటీ షిప్ వార్‌ఫేర్ సాంకేతికతను డీఆర్డీవో విజయవంతంగా పరీక్షించింది. ఈ అద్భుత ప్రయోగాల విజయంతో దీర్ఘశ్రేణి, ఖండాంతర బాలిస్టిక్ క్షిపణుల దాడులను గాల్లోనే అడ్డుకునే అరుదైన సామర్థ్యం భారత్‌కు లభించినట్లయింది. ఈ మైలురాయి ప్రయోగాల్లో భాగంగా డీఆర్డీవో ఇటీవల జూన్ 10, 11 తేదీల్లో వరుసగా మూడు ఫ్లైట్ టెస్ట్‌లను నిర్వహించింది.

ఈ మూడు పరీక్షల్లోనూ ఇంటర్‌సెప్టర్ క్షిపణులు నిర్దేశిత లక్ష్యాలను అత్యంత ఖచ్చితత్వంతో ఛేదించి, మల్టీలేయర్ బీఎండీ వ్యవస్థ యొక్క తిరుగులేని సామర్థ్యాన్ని నిరూపించాయి. ఈ అద్భుత విజయంతో ప్రపంచవ్యాప్తంగా అత్యాధునిక బీఎండీ రక్షణ సామర్థ్యం కలిగిన అగ్రదేశాల సరసన భారత్ చేరిందని డీఆర్డీవో వెల్లడించింది. దీనితో పాటు, నౌకాదళ బలాన్ని మరింత పెంచేలా సరికొత్త 'నావెల్ యాంటీ-షిప్ మిసైల్ మీడియం రేంజ్' (చీూూవీ-వీ=) తొలి పరీక్షను కూడా శాస్త్రవేత్తలు విజయవంతంగా పూర్తి చేశారు. రక్షణ రంగంలో సాధించిన ఈ వ్యూహాత్మక మైలురాయిపై కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రయోగానికి సంబంధించిన అద్భుతమైన ఫొటోలను ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' లో షేర్ చేస్తూ.. దేశ కీర్తిని పెంచిన డీఆర్డీవో శాస్త్రవేత్తలను, నౌకాదళ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# రోడ్డు విస్తరణ చేసేంతవరకు ఉద్యమం తప్పదు

### - సిపిఎం సీనియర్ నాయకులు




**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** పత్తికొండ రోడ్డు విస్తరణ చేపట్టాలని శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణంలోని స్థానిక చక్రాల రోడ్డు నుండి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నాలుగు స్తంభాల కూడలి దగ్గర ధర్నా నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర అధ్యక్షతన వహించగా సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటే శ్వర్ రెడ్డి సీనియర్ నాయకులు రంగారెడ్డి దస్తగిరి మాట్లాడుతూ పత్తికొండ రోడ్లు విస్తరణ పాలకులు అధికారులు చేపట్టే అంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదని పత్తికొండ ప్రజల గత 15 సంవత్సరాల నుండి ప్రజల ఆకాంక్షగా మిగిలిన రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని గత 15 సంవత్సరాల నుండి పాలిస్తున్నటువంటి పాలకులు అధికారులు కేవలం హామీల వరకే పరిమితం చేయడం సమంజసం కాదన్నారు. కొందరి ప్రయో జనాల కోసం లక్షలాదిమంది ప్రజల ఆకాంక్షను పక్కన పెట్టడం ఏదో ఒక రకమైన కారణాలు చూపి రోడ్డు విస్తరణను ఆపడం ఎంతవరకు సమంజస మని నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను పాలకులు అధికారులు పరిగణంలోకి తీసుకుని గతంలో తీసుకువచ్చిన స్టేట్ లాంటి రోడ్డు విస్తరణ నిలుపుదలను ఎదుర్కోవాలని ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరుకోరారు. పాలకులు ప్రజల కోసం పనిచేయాలని పెత్తందారుల కోసం కాదని పెత్తందార్ల ల కంటే నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలే పాలకులు అధికారులు గుర్తించాలన్నారు. పత్తికొండ రోడ్డు విస్తరణ కాకపోవడంతో పాలకులు ప్రజలు అధికారులు చూస్తూ ఉండగానే అనేక ప్రమాదాలు జరిగే ప్రజల ప్రాణాలు కోల్పోవడం కూడా జరిగిందని అలాంటి మరణించిన వారి కుటుంబాలకు కూడా నేటికీ ఎలాంటి ప్రభుత్వం నుండి ఎక్స్గ్రేషన్ గాని ఆదుకోవడం గాని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం బాధిత కుటుంబాలు రోడ్డున పడటం జరుగుతుందని ప్రజల ప్రాణాల కంటే ఏది ముఖ్యం కాదని వెంటనే పత్తికొండ పట్టణంలో రోడ్డు విస్తరణ చేపట్టి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమం చేపట్టి రోడ్డు విస్తరణ కార్యక్రమం పై ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, సిఐటియు మండల అధ్యక్షులు గోపాల్, రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు రాజుల కారప్ప, పుచ్చకాయల మాద రాముడు, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు డి అలిపిర, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు శిఖామణి,బుజ్జులు, ఆటో కార్మిక సంఘం నాయకులు శేఖర్, బజారు హమాలి కార్మిక సంఘం కార్యదర్శి ఉరుకుందు, సివిల్ సప్లై గోడౌన్ హమాలి కార్మిక సంఘం కార్యదర్శి చంద్ర, తుగ్గలి ఆటో కార్మిక సంఘం నాయకులు మాబు, హోసూరు గోడౌన్ హమాలి కార్మిక సంఘం కార్యదర్శి రామాంజనేయులు, సిపిఎం పార్టీ నాయకులు ఈరన్న, ఆటో అమాలి రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాపికొండల పర్యాటక బోటులో సాంకేతిక లోపం..

### - గోదావరిలో నిలిచిపోయిన బోటు - 89 మంది పర్యాటకులు సురక్షితం..

### - ప్రత్యామ్నాయ బోటుతో యాత్ర కొనసాగింపు



**దేవీపట్నం- సూర్య వాస్తవం :** పాపికొండల విహారయాత్రకు వెళ్తున్న పర్యాటక బోటులో సాంకేతిక లోపం తలెత్తడంతో గోదావరి నదిలో కొంతసేపు నిలిచిపోయిన ఘటన కలకలం రేపింది. అయితే అధికారుల సకాల స్పందనతో పర్యాటకులందరినీ సురక్షితంగా మరో బోటులోకి తరలించి యాత్రను కొనసాగించారు. దేవీపట్నం మండలంలోని గండిపోశమ్మ అమ్మవారి ఆలయం సమీపం నుంచి శు క్రవారం ఉదయం సుమారు 89 మంది పర్యాటకులతో ఓ బోటు పాపికొండల విహారయాత్రకు బయలుదేరింది. దేవీపట్నం పాత పోలీస్ స్టేషన్ ప్రాంతానికి చేరుకున్న సమయంలో బోటులో సాంకేతిక సమస్య తలెత్తడంతో సరంగు డ్రైవర్ బోటును నిలిపివేశాడు. వెంటనే ఈ విషయాన్ని కంట్రోల్ రూమ్ అధికారులకు తెలియజేయడంతో వారు అప్రమత్తమై బోటు పాయింట్ నుంచి జలశ్రీ బోటును పంపించారు. అనంతరం పర్యాటకులను సురక్షితంగా మరో బోటులోకి ఎక్కించి విహారయాత్రను కొనసాగించారు. ఈ ఘటనపై జలవనరుల శాఖ ఏఈ భాస్కర్ మాట్లాడుతూ, ఇంజిన్‌కు సంబంధించిన సాఫ్ట్ బేరింగ్ బిగుసుకుపోవడంతో సాంకేతిక సమస్య ఏర్పడిందని తెలిపారు. సమస్యను గుర్తించిన వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఆ రోజు ప్రయాణించిన రెండు పర్యాటక బోట్లు సురక్షితంగా తిరిగి చేరుకున్నాయని వెల్లడించారు.

**లైఫ్ జాకెట్లపై ప్రశ్నలు**

అయితే ఘటన అనంతరం వెలుగులోకి వచ్చిన కొన్ని ఫొటోల ఆధారంగా పర్యాటకులందరికీ లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉన్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొందరు ప్రయాణికుల వద్ద లైఫ్ జాకెట్లు కనిపించకపోవడంతో భద్రతా ప్రమాణాల అమలుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇది సిబ్బంది నిర్లక్ష్యమా..? లేక పర్యాటకులు జాకెట్లు ధరించకపోవడమా..? అనే విషయాలు స్పష్టత రావాల్సి ఉంది. గతంలో జరిగిన పడవ ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పర్యాటకులు, స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు షాక్..!

### - కోర్టు ఆదేశాల ఉల్లంఘనపై రూ.50 వేల జరిమానా

### - ఫైన్ చెల్లించిన తర్వాతే కౌంటర్ అంగీకరించాలని రిజిస్ట్రీకి ఆదేశాలు.






**హైదరాబాద్-సూర్య వాస్తవం :** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన నేపథ్యంలో ఆయనపై రూ.50 వేల జరిమానా విధిస్తూ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఖైరతాబాద్ మండలం యూసుఫ్‌గూడ పరిధిలోని సర్వే నంబర్ 45లో ఉన్న భూమికి సంబంధించి హైకోర్టు ఇప్పటికే యథాతథ స్థితి స్టేటస్ కొనసాగించాలని ఆదేశాలు ఇచ్చింది. అయితే, ఆ ఉత్తర్వులను పట్టించుకోకుండా హైడ్రా సిబ్బంది అక్కడి కాంపౌండ్ వాల్‌ను కూల్చివేసి, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి బోర్డు ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో బాధితులు కోర్టును ఆశ్రయించగా, కేసు విచారణ సందర్భంగా హైడ్రా తరఫున కౌంటర్ దాఖలు చేయడానికి గతంలోనే చివరి అవకాశం ఇచ్చినప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను నిర్లక్ష్యం చేసినందుకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై రూ.50 వేల జరిమానా విధిస్తూ, ఆ మొత్తాన్ని సీజే రిలీఫ్ ఫండ్‌లో వెంటనే జమ చేయాలని ఆదేశించింది. జరిమానా చెల్లించిన రశీదును సమర్పించిన తర్వాతే కౌంటర్ అఫిడవిట్‌ను స్వీకరించాలని రిజిస్ట్రీకి స్పష్టం చేసింది. ఈ మేరకు విచారణను తదుపరి తేదీకి వాయిదా వేసింది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )